# నిజం చెప్తాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 14-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:220 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## గత ఐదేళ్ల కష్టాలను గుర్తుచేసుకున్న సీఎం

గత ఐదేళ్లలో రాజధాని రైతులు, ముఖ్యంగా మహిళలు పడిన కష్టాలను, అవమానాలను తాను కళ్లారా చూశానని చంద్రబాబు అన్నారు. రాజధానిని ఎడారిగా, స్మశానంగా అభివర్ణించి అవహేళన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు రోడ్లపైకి వచ్చి పోరాడుతున్న సమయంలో, తాను కూడా 'జోలె పట్టి' వారికి అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ ఉద్యమ ఫలితమే ఈరోజు మళ్లీ ఇక్కడ సమావేశం కావడానికి కారణమని అన్నారు.

### రాహుల్ 'ఓటు చోరీ' ఆరోపణలపై
# సిట్ విచారణకు నో

- సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం
- రాజకీయ వివాదాలకు కోర్టులు వేదిక కాదని స్పష్టీకరణ



న్యూఢిల్లీ,అక్టోబర్13,(నిజం చెప్తాం)
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన 'ఓటు చోరీ' ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఇది రాజకీయ స్వభావం ఉన్న అంశమని, దీని కోసం న్యాయస్థానాలను వేదిక చేసుకోరాదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) కొట్టివేసింది.

# పాకిస్థాన్‌కు తాలిబన్ల హెచ్చరిక

- పాక్ సైన్యంలోని ఓ వర్గమే అశాంతికి కారణమన్న తాలిబన్లు
- ప్రతీకార దాడుల్లో 58 మంది పాక్ సైనికులను చంపామని ప్రకటన



అక్టోబర్13,(నిజం చెప్తాం)
తమ దేశంలో శాంతి, పురోగతిని చూసి పాకిస్థాన్ సైన్యంలోని ఓ వర్గం ఓర్వలేకపోతోందని ఆఫ్ఘనిస్థాన్ లోని తాలిబన్ ప్రభుత్వం సంచలన ఆరోపణలు చేసింది. ఇరు దేశాల మధ్య వివాదాస్పదంగా ఉన్న డ్యూరాండ్ లైన్ వెంబడి ఉద్రిక్తతలను ఆ వర్గమే ఉద్దేశపూర్వకంగా రెచ్చగొడుతోందని తీవ్రంగా విమర్శించింది

# నిజం, ధర్మం మన వైపున్నాయి

### కారు కావాలా.. బుల్డోజర్ కావాలా.. జూబ్లీహిల్స్ ఓటరు తేల్చుకోవాలి

- కాంగ్రెస్ గురించి తెలిసే గత ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు ఆ పార్టీని గెలిపించలేదన్న కేటీఆర్
- గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలు ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారని వ్యాఖ్య
- అజారుద్దీన్‌కు ఇచ్చిన ఎమ్మెల్సీ కోర్టులో నిలబడదన్న కేటీఆర్



హైదరాబాద్,అక్టోబర్13,(నిజం చెప్తాం)
జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. నిజం, ధర్మం కూడా బీఆర్ఎస్ పక్షానే ఉన్నాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ పార్టీ గురించి, రేవంత్ రెడ్డి గురించి హైదరాబాద్ నగర ప్రజలకు బాగా తెలుసని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కలేదని అన్నారు. అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని గుర్తుచేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలు సైతం ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కానీ, ఒక్క ముస్లిం ఎమ్మెల్సీ కానీ లేరని ఆయన విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అజారుద్దీన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి పోటీ చేశారని, ఈసారి కూడా ఆయన టిక్కెట్ ఆశిస్తారని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయనను తప్పించేందుకు కేవలం కాగితంపై 'ఎమ్మెల్సీ' అని రాసి మోసం చేశారని విమర్శించారు. అజారుద్దీన్‌కు ఇచ్చే ఎమ్మెల్సీ నిలబడదని రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. ఈ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని ఆయన తెలిపారు. షేక్‌పేటలో కబరస్థాన్‌కు ఇచ్చిన స్థలం కూడా ఆర్మీకి చెందినదని, అది కూడా కోర్టులో నిలబడదని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పారని, అది కూడా కోర్టులో నిలబడలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసినా ప్రజలను మోసం చేయడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని ఆయన విమర్శించారు.



### కొత్త రికార్డు సృష్టించిన
# బంగారం ధర

- తులం బంగారం రూ. 1.25 లక్షల మార్కును దాటిన వైనం
- ఒక్కరోజే కిలో వెండిపై రూ. 5,000 పెరుగుదల

హైదరాబాద్,అక్టోబర్13,(నిజం చెప్తాం)
బంగారం ధరలు కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తూ సరికొత్త గరిష్ఠాలకు చేరుకున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 10 గ్రాముల బంగారం ధర ఏకంగా లక్షా 25 వేల రూపాయల మైలురాయిని దాటి ఆల్-టైమ్ రికార్డు సృష్టించింది. గత పది రోజులుగా పెరుగుతూ వస్తున్న పసిడి ధర, సోమవారం కూడా అదే జోరును కొనసాగించింది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా పరుగులు పెట్టడం మార్కెట్‌లో కలకలం రేపుతోంది.



### కరూర్ తొక్కిసలాట కేసులో
# కీలక మలుపు

- దర్యాప్తు పర్యవేక్షణకు రిటైర్డ్ సుప్రీం జడ్జి నేతృత్వంలో కమిటీ
- నటుడు విజయ్ పార్టీ, బీజేపీ నేతల పిటిషన్లపై విచారణ

తమిళనాడులోని కరూర్‌లో 41 మంది మృతికి కారణమైన తొక్కిసలాట ఘటన దర్యాప్తులో సుప్రీంకోర్టు సోమవారం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ కేసు విచారణ బాధ్యతలను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా, సీబీఐ దర్యాప్తును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ఒక కమిటీని కూడా నియమించింది.

# అధిష్ఠానం చూసుకుంటుంది

- మంత్రి వివేక్ వ్యాఖ్యలపై అడ్లూరి లక్ష్మణ్ ఘాటు స్పందన
- ముగిసిన వివాదాన్ని మళ్లీ ఎందుకు లేవదీస్తున్నారని ప్రశ్న



హైదరాబాద్,అక్టోబర్13,(నిజం చెప్తాం)
తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రుల మధ్య నెలకొన్న విభేదాలు మరింత ముదురుతున్నాయి. తనపై కులం పేరుతో కుట్రలు జరుగుతున్నాయంటూ మంత్రి వివేక్ వెంకటస్వామి చేసిన ఆరోపణలపై మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు.

# నాలుగు రాష్ట్రాల్లో ఉప ఎన్నికల నగారా

- రాజస్థాన్, పంజాబ్, ఒడిశా, జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు
- నవంబర్ 11న పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు
- ఎమ్మెల్యేల మృతి, అనర్హతతో ఖాళీ అయిన స్థానాలు
- వివరాలతో నోటిఫికేషన్ విడుదల చేసిన భారత ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ,అక్టోబర్13,(నిజం చెప్తాం)
దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికల నగారా మోగింది. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సోమవారం ఈ మేరకు నోటిఫికేషన్లను విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు స్పష్టం చేసింది.వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్, పంజాబ్, ఒడిశా రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి, జమ్మూకశ్మీర్‌లో రెండు స్థానాలకు ఈ ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్‌లోని అంటా (193) నియోజకవర్గ ఎమ్మెల్యే కన్వర్ లాల్ మీనాపై 20 ఏళ్ల నాటి క్రిమినల్ కేసులో కోర్టు తీర్పు కారణంగా అనర్హత వేటు పడింది. ఈ ఏడాది మే 23న స్పీకర్ వాసుదేవ్ దేవనాని ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది.

### మేడారం ప్రాంగణాన్ని
# అద్భుతంగా తీర్చిదిద్దుతాం

- మేడారం పనులు సకాలంలో పూర్తి చేయడమే నా విధి..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..



హైదరాబాద్,అక్టోబర్13,(నిజం చెప్తాం)
మేడారంనిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటూనే ఉంటామని.. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామని అన్నారు. గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై సోమవారం అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అన్ని హంగులతో 90 రోజుల్లో పనులు పూర్తి చేయాలని, మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ చేశామని అన్నారు.ఎంత ఖర్చు అయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని.. మేడారం పనులు సకాలంలో పూర్తి చేయడమే నా విధి.. అని మంత్రి పొంగులేటి తెలిపారు.

# రైతులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- రాజధాని అమరావతిలో సీఆర్డీఏ నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- గత ఐదేళ్లలో రైతులు పడిన కష్టాలు, అవమానాలు చూశానన్న సీఎం



అమరావతి,అక్టోబర్13,(నిజం చెప్తాం)
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఐదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ నూతన అధ్యాయం ప్రారంభమైంది. సీఎం చంద్రబాబు సోమవారం రాజధాని ప్రాంతంలో నిర్మించిన సీఆర్డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) కార్యాలయ భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ భవనం ప్రారంభం కేవలం ఆరంభం మాత్రమేనని, అమరావతి అభివృద్ధి ప్రస్థానం ఇప్పుడే మొదలైందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతులను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేనని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.గత ఐదేళ్లలో రాజధాని రైతులు, ముఖ్యంగా మహిళలు పడిన కష్టాలను, అవమానాలను తాను కళ్లారా చూశానని చంద్రబాబు అన్నారు. రాజధానిని ఎడారిగా, స్మశానంగా అభివర్ణించి అవహేళన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ త్యాగాల ఫలితాలను మీరు మళ్లీ అనుభవించడానికి నేను అన్ని విధాలా సహకరిస్తాను" అని రైతులకు భరోసా ఇచ్చారు.



# గాజాలో ఉత్కంఠకు తెర

- బందీల విడుదల ప్రక్రియను ప్రారంభించిన హమాస్
- పక్రియ మొదలైనట్టు ధ్రువీకరించిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్

అక్టోబర్13,(నిజం చెప్తాం)
గాజాలో రెండేళ్లుగా కొనసాగుతున్న భయానక వాతావరణానికి తెరపడింది. అమెరికా చొరవతో ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంలో భాగంగా, హమాస్ చెరలో ఉన్న బందీల విడుదల ప్రక్రియ సోమవారం ఉదయం ప్రారంభమైంది.

# శ్రీరామ్ సాగర్ రెండవ దశ నిర్మాణానికి రామిరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడం తగదు



**- కమ్యూనిస్టుల పోరాట ఫలితమే శ్రీరాంసాగర్ రెండవ దశ నిర్మాణం**
**- కమ్యూనిస్టు త్యాగాలను తరచూ గుర్తుచేసే సీఎం రేవంత్ నీకు ఇది తగునా?**
**- శ్రీరామ్ సాగర్ రెండవ దశ నిర్మాణానికి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి**
**- సిపిఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్**

పాలక వీడు అక్టోబర్ 13 నిజం చెబుతా%శీ% న్యూస్రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారి సంస్మరణ సభలో శ్రీరామ్ సాగర్ రెండవ దశ నిర్మాణానికి ఆర్డిఆర్ పేరు పెడతామని సీఎం రేవంత్ ప్రకటించడం అభ్యంతరకరం అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పేర్కొన్నారు కమ్యూనిస్టుల దశాబ్దాల పోరాటాల ఫలితంగా ముఖ్యంగా సిపిఎం పార్టీ నరసింహారెడ్డి నాయకత్వంలో పోరాటాలు చేసిన ఫలితంగానే రెండవ దశ నిర్మాణం జరిగిందని పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో మరియు క్షేత్రస్థాయిలో కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే నిర్మాణం జరిగిందని శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణ పోరాటంలో ఎలాంటి సంబంధం లేని ఆర్డిఆర్ పేరు పెట్టడం దేనికి సంకేతం అని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం చేయాలని ఆయన కోరారు పేద ప్రజల కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం భూమి కోసం ప్రజల పక్షాన పోరాడిన భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టడం సముచితమని అదే విధంగా ఆయన ఇప్పుడు మాట్లాడిన శ్రీరాంసాగర్ రెండో దశ నిర్మాణం బీబీనగర్ నడికుడి రైలు మార్గం అనే వాటిపై పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన చరిత్ర వామపక్షాలకు ముఖ్యంగా సిపిఎం పార్టీకి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి కి ఉన్నదని కావున ఇప్పటికైనా ప్రభుత్వం పునరాశించి శ్రీరాంసాగర్ రెండో దశ నిర్మాణానికి భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని కోరారు

# బిసి రిజర్వేషన్లకు అడ్డు పడొద్దు

**- మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్య గౌడ్..**



మాడ్గుల అక్టోబర్ 13 (నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం బుడుగు బలహీన, సబ్బండ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ ఎన్నడు లేని విధంగా రాజకీయ,విద్య ఉపాధి అవకాశాల్లో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్య గౌడ్ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో ఎప్పటికీ నిలిచే విధంగా ఎస్సీలకు ఏబి సిడి వర్గీకరణ, బిసి వర్గానికి స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు అసెంబ్లీలో మంత్రి వర్గం తీర్మానం చేసి ప్రత్యేక జివో ద్వారా గవర్నర్ ఆమోదం కొరకు సిఫారసు చేసింది. దీనిని అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ విచ్చిన్న శక్తులు కోర్టుల ద్వారా అడ్డు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సుప్రీం కోర్టులో బిసి లకు అనుగుణంగా తీర్పు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతిపక్ష పార్టీల నాయకులకు చిత్తశుద్ధి ఉంటే బడుగు బలహీన వర్గాలపై ప్రేమ ఉంటే ఈ అడ్డు కట్టలను మానుకొని వారికి బాసటగా నిలువాలని పలు రాజకీయ పార్టీలను వేడుకుంటున్నామని ఆయన కోరారు.

# ఉప్పల్ హిల్స్ కురుమ నగర్ లక్ష్మీ నరసింహ కాలనీలకు మహార్దశ





**- ఉప్పల్ హిల్స్ లో రూ.55 లక్షలతో స్ట్రాం వాటర్ పైపు లైన్ నిర్మాణం**
**- లక్ష్మీ నరసింహ కాలనీలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి పనులు**
**-సీఎం రేవంత్ రెడ్డి చొరవతో డివిజన్ కు భారీగా నిధులు**
**- పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్అక్టోబర్ 13( నిజం చెపుతాం )పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిధులు రాక, అభివృద్ధి పనులను చేయకపోవడంతో కాలనీలలో సమస్యలు పెరిగిపోయాయని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు.నాడు మల్కాజ్‌గిరి ఎంపీగా, నేడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని గుర్తు చేశారు సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరేమేశ్వర్ రెడ్డి సారధ్యంలోనియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా కావాల్సినన్ని నిధులను మంజూరు చేయిస్తున్నారు. ఉప్పల్ డివిజన్‌లోనూ అభివృద్ధి పనులు చకచకా వేగంగా జరుగుతు న్నాయని కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఉప్పల్ లోని ఉప్పల్ హిల్స్ లో రూ.55 లక్షలతో స్ట్రాం వాటర్ పైపు లైన్, లక్ష్మీ నరసింహ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఉప్పల్ లో రూ.27 కోట్లతో నల్లచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు.కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాజ్ కుమార్ దుర్గం నవీన్ యాదవ్. బాజా అబ్బయ్య గోవింద్ ఈగ ఆంజనేయులు ముదిరాజ్ సల్లా ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్ మంగ సుధాకర్ యాదవ్,టి శ్రీనివాస్ రెడ్డి అక్కు రవి కుమార్ స్వామి మహేందర్ సంజయ్ హుస్సేన్ కుమార్ ఎన్ కిట్టు శేఖర్ రాములు బాజా అబ్బయ్య , నర్సింహ గౌడ్ , ఊషయ్య రాజు చారి ఎం అయిలయ్య బాబూరావు శ్రీనివాస్, సైదులు కృష్ణ రాజ్ కుమార్ చట్టి రామకృష్ణ ,రమేష్, రాములు సోమేష్, గుర్రం రమేష్, నరేందర్.ఎండి హర్షద మాజిద్.రవీందర్ . కొమురయ్య కుమార్ హరీష్ ,దయాకర్ యాదవ్

# ముసరాంబాగ్ బ్రిడ్జిని పరిశీలించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: అక్టోబర్13( నిజం చెబుతాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ముసరా%శీ% బాగ్ బ్రిడ్జిని పరిశీలించి బ్రిడ్జిపై నుంచి వాహనాలను అనుమతించకపోవడంతో దిల్ సుక్ నగర్,మలక్ పేట్ వెళ్లే ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, త్వరితగతిన దెబ్బతిన్న బ్రిడ్జి మరమ్మతులను పూర్తిచేసి, సాధ్యాసాధ్యాలను పరిశీలించి ద్విచక్ర వాహనాలు వెళ్లే విధంగా సంబంధిత అధికారులు చొరవ చూపాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు,నూతనంగా నిర్మిస్తున్న ముసరాంబాగ్ బ్రిడ్జి పనులను ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆకాష్ నగర్ లో విద్యుత్ తీగలపై,జన నివాసాలపై ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగింప చేయాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిపించి చెట్ల కొమ్మలను తొలగింప చేయించడం జరిగిందిఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, వంజరి ప్రకాష్,షానూర్,పాక నర్సింగ్,మహమ్మద్ రఫీక్, యూసుఫ్ బాబా,జమీల్, అజార్,లక్ష్మక్క,సంతోష్ చారి, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తు పదార్థాలు సేవించే యువతకు అడ్డగా మారిన రామంతపూర్ చిన్న చెరువు



**- చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కన్ తొలగించండి**
**- నూతనంగా ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ ను అందరూ వాడుకునే విధంగా అందుబాటులోకి తేవాలి**
**- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది కొండ్రన్ పల్లి గిరిబాబు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 13( నిజం చెపుతాం )తెలంగాణ ముఖ్యమంత్రి చెరువుల పరిరక్షణకై హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేసి దాని ద్వారా చెరువులను కాపాడుతూ ఇటీవల అంబర్పేట్ నియోజకవర్గం లోని నల్లకుంట చెరువుల్లో బతుకమ్మ సంబరాలు చేసుకోవడం హర్షనీయం కానీ రామంతపూర్ గ్రామంలోని చిన్న చెరువు గతంలో చాలా వైభవంగా ఉండేది యాదవ సోదరులు ఆ చెరువులో వారి బర్లని తీసుకెళ్లడం వాటిని శుభ్రంగా కడుక్కునేవాళ్ళు అలాగే బతుకమ్మ పండగ వచ్చినప్పుడు యావత్ రామంతపూర్ గ్రామమంతా అక్కడికి వెళ్లి బతుకమ్మను వదిలేవారు కానీ గత కొన్ని రోజులుగా రామంతపూర్ చిన్న చెరువు గంజాయి మత్తు పదార్థాలు సేవించే యువతకు అడ్డంగా మారింది అలాగే చెరువులో గుర్రపు డెక్క నిండుగా పేరుకపోవడం, గతంలో చిన్న చెరువు సుందరీకరణ పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మించారు కానీ అది వాకింగ్ ట్రాక్ కాస్త డంపింగ్ ట్రాక్ అయ్యిందని ఆవేదన వ్యక్తం చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది కొండ్రోన్ పల్లి గిరిబాబు అలాగే సోషల్ మీడియా ద్వారా హైడ్రాస్ సంస్థకి అలాగే స్థానిక కార్పొరేటర్ కు చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క నీ త్వరగా తొలగించాలని అలాగే వాకింగ్ ట్రాక్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల నియంత్రణకు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం ధర్మారం (బి )బ్యాంక్ ఆఫ్ బరోడా ధర్మారం( బి )లో ఖాతాదారులకు అవగాహన కల్పించిన డిచ్ పల్లి పోలీసులు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పోలీస్ శాఖ. జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాలతో డిచ్ పల్లి మండలంలోని ధర్మారం(బి )గ్రామంలో హెచ్ డి ఎఫ్ సి,బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకులలో ఖాతాదారులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన డిచ్ పల్లి పోలీసులు... బ్యాంకు ఖాతాదారులు ఇటీవల సైబర్ నేరాల వల్ల తమ డబ్బునునష్టపోతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ 2 సుమనారెడ్డి కోరారు. సోమవారం రోజు ధర్మారం (బి )గ్రామంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా హెచ్డిఎఫ్సి బ్యాంకులలో ఖాతాదారులకు సైబర్ నేరాలపై నియంత్రణకు అవగాహన కల్పించారు. ప్రతి ఖాతాదారుడు తమకు వచ్చే మొబైల్ మెసేజ్లను ఏది పడితే అది ఓపెన్ చేయకూడదని సూచించారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి నెంబరు అడుగుతే చెప్పకూడదని కోరారు. కే వై సి లింకు ఇతర ఫోన్లో సైబర్ మెసేజ్లు వస్తే బ్యాంకుకు సంబంధించిన ఎలాంటి వివరాలు అవతల వ్యక్తులకు ఇవ్వవద్దని కోరారు. ప్రతి ఖాతాదారుడు తమ ఫోను జాగ్రత్తగా వాడి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల సైబర్ క్రైమ్ లు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారని, తర్వాత పోలీసులను ఆశ్రయించడం జరుగుతుందన్నారు. ముందు జాగ్రత్తగానే ఫోన్ ద్వారా ఇలాంటి మెసేజ్ వచ్చిన స్పందించవద్దని నిరక్షరాస్యులైన గ్రామీణులు మెసేజ్లు ఇతరులకు చూపించి వివరాలు తెలుసుకోవాలని లేకపోతే,ఆ మెసేజ్లు ఓపెన్ చేయలేకపోవడమే ఉత్తమ మని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో ఎక్కువగా వ్యవసాయ కూలీలు వ్యవసాయం చేసేవారు బీడీలు చేసే మహిళలునిరక్షరాస్యులు ఉన్నందున సైబర్ మోసగాళ్లు నేరాలకు పాల్పడే అవకాశం ఉందని వివరించారు. ప్రజలు ఖాతాదారులు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీస్ శాఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని సైబర్ వారియర్ నిర్మల జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ భాస్కర్,ఖాతాదారులు డిచ్ పల్లి పోలీసులు హెడ్ కానిస్టేబుల్ ఉషన్న పాల్గొన్నారు.

# రామంతపూర్ హోమియోపతి వైద్య కళాశాలలో హోమియోపతి ఎక్స్పో

**- పాత్రికేయుల సమావేశంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ యన్ లింగరాజు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 13( నిజం చెపుతాం )హైదరాబాద్ రామాంతపూర్ లోని జె.ఎస్.పి.ఎస్ ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈ నెల 17, 18వ తేదీన హోమియోపతి ఎక్స్పో-2025 కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ లింగరాజు పేర్కొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ లింగరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో ఎంబీబీఎస్ వైపే కాదు అంతకంటే అద్భుతంగా హోమియోపతి వైద్యం ఉంటుందని ఈ నెల 17, 18న జరిగే హోమియోపతి ఎక్స్పో లో హోమియోపతి వల్ల ఎన్నో వ్యాధులకు ఉన్న అద్భుతమైన చికిత్స విషయాలు, హోమియోపతి వైద్యం అభ్యసించడం వలన ఉపయోగాలు ప్రజలకు, 9వ, 10వ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలియచేయుటకు ఈ హోమియోపతి ఎక్స్పో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించడం జరుగుతుందని తప్పకుండా ప్రజలు, విద్యార్థులు ఈనెల 17, 18న జరిగే హోమియోపతి ఎక్స్పో కార్యక్రమంలో పాల్గొని హోమియోపతి వలన కలిగే లాభాలను, ఇక్కడ అందిస్తున్న వైద్య విషయాలను, ఇక్కడ జరుగుతున్న పరిశోధనలను తెలుసుకోవాలని ప్రినిపాల్ లింగరాజు తెలియచేశారు ఈ సమావేశంలో డాక్టర్ ఎం లింగరాజు ప్రిన్సిపల్ అండ్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఈ కృష్ణమూర్తి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పార్థసారథి ప్రోగ్రాం ఇన్చార్జ్ పాల్గొన్నారు



# రోడ్లను ధ్వంసం చేస్తున్న ఇసుక లారీలు.. పెట్రేగి పోతున్న ఇసుక మాఫియా

భద్రాచలం అక్టోబర్ 13(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక ఏఎంసి కాలనీలోమాల మహానాడు ముఖ్య కార్యకర్తలసమావేశంనిర్వహించటం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగామాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్రాజ్,పాల్గొనిమాట్లాడుతూ. భద్రాచలం నియోజక వర్గంలో ఇసుక లారీలు రోడ్లను ధ్వంసం చేస్తూ ఇసుక మాఫియా హద్దులు లేకుండా ప్రవర్తిస్తుందని లారీల తాకిడికి పాత బ్రిడ్జి కూడా కూలిపోయే ప్రమాదంలో ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం పట్టించుకోక పోవటం వలన ప్రతీ రోజు ఆక్సిడెంట్స్ అవుతున్నాయని, ఉపరీతంగా లారీలు తిరగటం వలన రోడ్లు బాగా పాడై గుంతలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇసుక లారీల నుండి ప్రజలను ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీ,మంత్రులు కాపాడాలని కోరారు. భద్రాచలం నియోజక వర్గంలోని రోడ్లు గుంతలు కావడానికి కారణం ఐన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుసును, వాని మేరీ ,అరుణ, రుతమ్మ మురికి శీను సుభద్ర సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో పలు అభివృద్ధి పనులలో భాగంగా సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

భద్రాచలం అక్టోబర్ 13(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండలంలో ఇండస్ట్రియల్ ఏరియా, అశోక్ నగర్ కొత్త కాలనీ, రాజపేట కాలనీ, శాంతినగర్ కాలనీ, ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ నందు పలు అభివృద్ధి పనుల్లో భాగంగా సిసి రోడ్లకు శంకుస్థాపనలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. త్వరలోనే రామాలయం టెంపుల్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుంది. లక్షల రూపాయలు నిధులను తీసుకువచ్చి భద్రాచలం అభివృద్ధి చేస్తున్నందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని శంకుస్థాపన చేసిన ప్రతి ఒక్క కాలనీ లోని ప్రజలు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ కుల సంఘ కమిటీ ఎన్నిక



ఇచ్చోడ అక్టోబర్ 13,(నిజం చెపుతాం) :మండల కేంద్రంలోని ఆదివారం స్థానిక ఇచ్చోడ మార్కెట్ యార్డులో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అనంతరం తమ ఉనికిని చాటలని, అధ్యక్షునిగా ఎన్నికైన దుబ్బాక అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ తనకు ఇచ్చిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని మాదిగ సంక్షేమ సంఘం కోసం అభ్యున్నతి కోసం నిస్వార్థంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ మార్చాలని అధ్యక్షులు దుబ్బాక అశోక్ అన్నారు. ఇచ్చోడ మాదిగ కుల సంఘం యొక్క కాలనీ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా, దుబ్బాక అశోక్ ఉపాధ్యక్షులు, అన్నెల లక్ష్మణ్ ,కొల్లూరి సంతోష్ ప్రధాన కార్యదర్శి,సిరిసిల్ల భూమయ్య. కోశాధికారి జల్లి దుర్గయ్య, కొత్తూరి లక్ష్మణ్.కార్యదర్శి, మచ్చ, అజయ్.సహాయ కార్యదర్శి, కాశిపాక, విష్ణు. ఈ కార్యక్రమంలో సభ్యులు, దేవునిరి, ఆడేళ్లు, ముడుగు శివ, దవు, రాజు, ముడుగు, శీను. చింటూ.అరపెల్లి, రవి. మరియు, చిట్టి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎంఐఎం నూతన కార్యవర్గం ఎన్నిక




ఇచ్చోడ అక్టోబర్ 13,(నిజం చెపుతాం) : మండల కేంద్రంలోని ఎంఐఎం నూతన కార్యవర్గాన్ని ఆదివారం అదిలాబాద్ జిల్లా ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ నజీర్ హైమద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఎంఐఎం పార్టీ ఇచ్చోడ అధ్యక్షునిగా షేక్ జావిద్, జనరల్ సెక్రెటరీగా షేక్ షాజిద్, ట్రెజరుగా సూఫియన్, జైంట్ సెక్రెటరీగా షేక్ హర్షద్, షేక్ ఆధార్, అఫ్రోచ్, సాదిక్ లను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ మండలంలోని ఎంఐఎం పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి వారి తరపున పోరాడుతామన్నారు అనంతరం నూతన కమిటీ సభ్యులను టౌన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో సాజీర్ అహ్మద్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ రెహమత్ నగర్ డివిజన్ ఇంచార్జీలుగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ - ఖానాపూర్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ .



నేరడిగొండ అక్టోబర్ 13(నిజం చెపుతాం ప్రతినిధి): వచ్చే నెల నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ , ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ లకు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రెహమత్ నగర్ డివిజన్లో పలు బూత్‌లకు ఇంచార్జీలుగా నియమితులయ్యారు.తమపై ఎంతో నమ్మకం తో జూబ్లీహిల్స్ రెహమాత్ నగర్ డివిజన్ ఇంచార్జిలుగా మాకు అప్పచెప్పినందుకు కేటీర్ కి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ – ఖానాపూర్ టిఆర్ఎస్ ఇంచార్జ్ జనసేన నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.

# ఓటు చోరీ సంతకాల సేకరణ



నేరడిగొండ అక్టోబర్ 13(నిజం చెపుతాం ప్రతినిధి ):ఈరోజు బోథ్ పట్టణం లో కాంగ్రెస్ పార్టీ మరియు రాహుల్ గాంధీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఓటు చోరీ కార్యక్రమంలో భాగం గా ఏ ఎం సీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ఆధ్వర్యంలో బోథ్ పట్టణం లో ఓటు చోరీ సంతకాల సేకరణ పూర్తి చేయడం జరిగింది.

# సిపిఆర్ పై అవగాహన సదస్సు...






### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కిరణ్

ఇచ్చోడ అక్టోబర్ 13,(నిజం చెపుతాం) : మండల కేంద్రంలో సోమవారం జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుమలత డిటిసిఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కిరణ్ అదేవిధంగా మధురిమ వారి ఆధ్వర్యంలో ఇచ్చోడ మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో అలాగే జూనియర్ కళాశాలలో సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన సదస్సులు జరుగునున్నాయి. సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా క్షయ నివారణ అధికారి తెలిపారు. అలాగే కాడియో ఫుల్ మొనరి అసోసియేషన్, రెస్యూ బ్రీతింగ్ సిపిఆర్ ను విద్యార్థులతో చేసి చూపించారు .గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి చాలామంది గుండె జబ్బుల బారిన పడుతున్నారు. కావున ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన వారికి సిపిఆర్ చాలా కీలకంగా ఉంటుంది . కాబట్టి సిపిఆర్ చేసినట్లయితే అటువంటి వారు తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుమలత వివరించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి ఎస్ హెచ్ ఓప్రశాంత్,ఎంఎల్ హెచ్పి రాజు భాయి,అన్నపూర్ణ హెచ్ ఎస్ రాథోడ్ కైలాస్, సుభాష్ హెల్త్అసిస్టెంట్ ,సుజాత ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ , స్కూల్ పిల్లలు, కాలేజీ పిల్లలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం.భోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భోడ్డు గంగారెడ్డి



బోథ్ అక్టోబర్ 13(నిజం చెపుతాం ప్రతినిధి ) బోథ్ సుందరీకరణ–సెంట్రల్ లైటింగ్ కి అప్పటి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనుమతి రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్, గ్రంథాలయం తెచ్చే బాధ్యత మాదే.స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ బోథ్ ప్రజలను మభ్యపెట్టి, లేనిది ఉన్నట్టుగా కట్టు కథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే పనిలో బోత్ నియోజకవర్గ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నేతలు ఉన్నారని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు.గత పది సంవత్సరాల కాలంలో బోథ్ అభివృద్ధిని తిరోగమనంలోకి తీసుకుపోయిన బీఆర్ఎస్ నేతలు వేదాలు వల్లించినట్టుగా బోథ్ అభివృద్ధిపై హామీలు ఇవ్వడం హాస్యాస్పదమని ఆనాడు అధికారం చేతిలో ఉన్న రెవెన్యూ డివిజన్ ఇవ్వకుండా, డిగ్రీ కాలేజ్ ను తరలించి, గ్రంథాల ఏర్పాటును మరిచి, మండల తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన నిధులను మంజూరు. కాకుండా అడ్డుకున్నది ఎవరో బిఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు.బోథ్ ఎక్స్ రోడ్ నుండి బోథ్ పట్టణమునకు వరకు రోడ్డు అభివృద్ధి, కుచులాపూర్ వెంకటేశ్వర ఆలయం నుండి బోథ్ పట్టణంలో సెంట్రల్ లైటింగ్, బోథ్ సుందరీకరణ కోసం గత జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, దాని ఆధారంగా ఇప్పుడు బోథ్ శాసనసభ్యులు నేనే తెచ్చాను అన్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారని, 18 కోట్ల నిధులు కాదు కానీ బోథ్ పట్టణానికి కనీసం తన కోటాలో 18 ఇండ్లు కూడా ఇవ్వలేదని ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు.బోథ్ అంబేద్కర్ సెంటర్ నుండి పోచమ్మ గల్లీ బ్రిడ్జి వరకు, న్యూ కాలం నుండి మైసమ్మ గల్లి మర్లపల్లి రోడ్ వరకు, పట్టణ ప్రధాన వీధులలో మరమ్మత్తులు, సాయి నగర్ కి ప్రత్యేక నిధులు ఇవ్వాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి ని కోరడం జరిగిందని, దానికి సంబంధించి ప్రతిపాదనలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి కి అందించడం జరిగింది అని తెలిపారు.సమీప భవిష్యత్తులో బోథ్ పెండింగ్లో ఉన్న సమస్యలతో పాటు, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు సొంత పక్కా భవనాలు నిర్మిస్తామని, రాబోవు ఐదు సంవత్సరాలలో రైతులందరికీ పోలంబాటలో భాగంగా అన్ని పానాధులను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు ప్రజా పాలనకు మద్దతు తెలిపి బోథ్ అభివృద్ధికి కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి, పిఏసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రర్, ఆత్మా డైరెక్టర్ రహీముద్దీన్, సీనియర్ నాయకులు మెరుగు భోజన్న, వోటర్ కార్ రాజశేఖర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు షేక్ షాకీర్, అబ్దుల్ హసీబ్,కౌసర్, కురుమే గంగారాం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరీక్షించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13(నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యాసంస్థల్లో వంద శాతం ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులు అందరూ ప్రభుత్వ విద్యాసంస్థలను నిరంతరం తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఈ నెల 15 వ తేదీ నుంచి నవంబర్ 14 వ తేదీ వరకు పశువుల్లో ఫుట్ అండ్ మౌత్ వ్యాధి నిర్మూలనకు గాను టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న వరద నష్ట నివారణ బకాయిలు చెల్లించేలా తహశీల్దార్లు చొరవ చూపాలని పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి నాయకులపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు

### అక్రమంగా వలస వచ్చినా లంబాడా నాయకుల్లారా కబార్దర్
### తుడుందేబ్బ జాతీయ నాయకుడు మైపతి అరుణ్ పై లంబాడా నాయకుల విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాం
### లంబాడా నాయాకుల విమర్శల పై ఘాటుగ విరుచుకుపడిన తుడుందేబ్బ రాష్ట్ర అధ్యక్షులు కోట్నక విజయ్ కుమార్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం) కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని వెల్గి వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కోట్నక విజయ్ కుమార్ లంబాడా నాయకులపై తీవ్రంగా స్పందించి ధ్వజమెత్తారు... తుడుందెబ్బ జాతీయ నాయకుడు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ వారిపై విమర్శలు చేసిన లంబడా నాయకులపై తీవ్రంగా స్పందించి ఘాటుగా విమర్శలు చేశారు . ...1976 లో లక్షన్నర ఉన్న లంబాడాలో మూడు రేట్లు అధికంగా ఎలా పెరిగారు ఇలా జనాభా పెరగాలంటే కేవలం పందులకే సాధ్యం అవుతుంది అలాంటిది లంబాడాలు జనాభా ఎలా పెరిగారు ఇది కాదా రుజువు అంటూ మాట్లాడిన డాక్టర్.మైపతి అరుణ్ కుమార్ కుమార్ ఏలాంటి తప్పుగా మాట్లాడలేదు నిజమే మాట్లాడినారు అందులో తప్పే లేదు పందులు మాత్రమే అలా 15 20 మంది పిల్లలను కంటాయి దానిని ఇష్టం వచ్చినట్లుగా లంబాడ నాయకులు అనుకుంటూ ఆదివాసీ నాయకులపై ఆదివాసి సమాజంపై విమర్శలు చేస్తే ఊరుకునేదే లేదని అక్రమంగా వలస వచ్చి రిజర్వేషన్లను కొల్లగొట్టి ఆదివాసులకు అన్యాయం చేస్తూ ఉంటే 2017 ఉద్యమం తారాస్థాయికి తీసుకెళ్లిన తర్వాత కోర్టు తీర్పు వరకు వేచి చూస్తూ చట్టాలకు అనుగుణంగా గౌరవిస్తూ ఉంటే ఆదివాసులపై ఇష్టం వచ్చినట్లుగా విమర్శలు చేస్తే ఆదివాసి సమాజం ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకెలాల్సిన అవసరం పడుతుంది ఆని కోర్టు ను గౌరవించి న్యాయం చేస్తుంది అనే నమ్మకంతో ఆదివాసులు ఉంటే ఇష్టం వచ్చినట్లు లంబాడి నాయకులు విమర్శలు చేస్తే వాళ్లను తరిమే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.... ఇలాంటి ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేసే వారిని ప్రభుత్వం వెంటనే వారిపై కేసులు నమోదు చేసి వారిని అదుపులో ఉంచాలని లేకుంటే ఆదివాసులు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తే పరిస్థితులు వేరే విధంగా ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాయి సెంటర్ జిల్లా సర్ మేడి కుర్సెంగా మోతిరాం, వాంకిడి మండల తుడుందెబ్బ అధ్యక్షులు మడవి భీంరావ్, ఉపాధ్యక్షులు ఆత్రం జగన్నాథ్ రావు,గౌరవ అధ్యక్షులు ఉయిక రాము, మరియు తుడుందెబ్బ రాయ్ సెంటర్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హామీ పథకాలను బీజేపీ కాపీ కొడుతోంది

### - ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం)కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీ పథకాలను బీజేపీ కాపీ కొడుతోందని ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హొటల్ లో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుతో కలిసి సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసేందుకు “సంఘటన్ సుజన్ అభియాన్” కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (డీసీసీ) ఎంపిక చేయనున్నారని దీని కోసం ఏఐసీసీ పరిశీలకులను నియమించిందని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజలను విభజించి పాలిస్తుందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు మూడేళ్ల గడువు ఉందని, కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ స్థాయిలో ఇంటింటికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖ శ్యాం నాయక్, సారంగాపూర్ నిర్మల్ భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అబ్దుల్ హాది, సోమా భీమ్ రెడ్డి, ఆనంద్ రావు పటేల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ, ఆత్మ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గాభవాని, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరు కృష్ణవేణి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సమరసింహారెడ్డి, వివిధ మండల పార్టీ అధ్యక్షుడు విజేందర్ వివిధ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్, కుంట వేణుగోపాల్, నక్కల మధుకర్ రెడ్డి, తక్కల విద్యాసాగర్ రెడ్డి, గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, బొల్లోజు నరసయ్య, పట్టణ అధ్యక్షుడు శివకృష్ణ, (చిన్ను ) వివిధ ఆలయాల చైర్మన్లు, డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో గూగుల్ ఏఐ హబ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక రంగాల భవిష్యత్తును మార్చే దిశగా ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. టెక్నాలజీ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో సుమారు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.87,250 కోట్లు) భారీ పెట్టుబడితో ‘గూగుల్ ఏఐ హబ్’ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో ఒకటిగా నిలవబోతున్న ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించి మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ ప్రతినిధుల మధ్య కీలక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరగనుంది. ఈ ఒప్పందంతో విశాఖపట్నం దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు (%ూ×%) నగరంగా

# న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన ధర్నా..**
**- సందే కార్తిక్ మాదిగ ఎం.ఎస్.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి.**



అదిలాబాద్ అక్టోబర్ 13, నిజం చెపుతాం) :ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగఆధ్వర్యంలోనిర్వహించినటువంటి నిరసన ధర్నాకు ముఖ్య అతిథిగా ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా ఇన్చార్జి సందే కార్తీక్ మాదిగ హాజరై మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయ్ మీద రాకేష్ కిషోర్ అనే న్యాయవాది కాలి బూటు విసిరేయడాని తీవ్రంగా ఖండిస్తున్నాం.. ఇది కేవలం గవాయి మీద జరిగిన దాడి కాదు ఇది దేశ రాజ్యాంగన్నీ అనుసరిస్తున్న ప్రతి ఒక్కరి మీద జరిగిన దాడి అని సందే కార్తీక్ మాదిగ తెలియజేశారు. ఈ దేశంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి అయోధ్య రామ జన్మభూమి కేసు కూడా సుప్రీంకోర్టులోనేపరిష్కరించబడింది ఆ రామజన్మ రామ మందిరం కట్టాలని కొందరు వద్దని కొందరు వాదనలు వినిపించారు. 1985లో కారంచేడు లో దళితుల పై జరిగిన ఊచకోత దాడి కేసు 23సంవత్సరాలు అనంతరం కూడా సుప్రీంకోర్టు లోనే తీర్పు వచ్చింది.. అదేవిధంగా కేరళ శబరిమలైలోకి కూడా స్త్రీలను రాణించాలని కొందరు వద్దని కొందరు కూడా వాదనలు ప్రతిపాదనలువినిపించారు అలాగని చెప్పి మాకు కేసు అనుకూలంగా రాలేదని చెప్పి జడ్జిల మీద ప్రధాన న్యాయమూర్తుల మీద చెప్పులు బూట్లు విసిరేసినటువంటి చరిత్ర ఇంతవరకు దాఖలు కాలేదు కేవలం బిఆర్ గవాయ్ దళితులు కాబట్టే ఈ దాడి జరిగిందని ఇది ముమ్మాటికి రాజ్యాంగంపై ప్రజాస్వామ్యస్ఫూర్తిపై జరిగిన దాడిగా సమాజమంతా గ్రహిస్తుంది..ఢిల్లీ పోలీసులు ఈ కేసును సుమోటోగా స్వీకరించి లోతైన విచారణ చేపట్టి ఈ దాడికి పాల్పడ్డ ఆ న్యాయవాదిని మరియు ఈ దాడి వెనకాల ఉన్న రాజ్యాంగ విద్రోహ శక్తులను గుర్తించి సమగ్ర విచారణ చేపట్టి ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు పునరవృతం కాకుండా పకడ్బందీగా చట్టాలను రూపొందించి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాంఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరేల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు కాంబ్లే బాలాజీ మాదిగ, ఏం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రీకాంత్ మాదిగ సందూరి వినయ్ సాగర్, ఇండ్ల ఎల్లన్న, ఆరేపల్లి గణేష్, కల్లేపల్లి ప్రేమ్ రాజ్, జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట సుభాష్, చిట్టి రవి, పసుల వేణు మాదిగ , దాసరి రాంప్రసాద్ మాదిగ కడదారపూ భూమన్న, తరుడి శంకర్, కొత్తపల్లి రాజేశ్వర్, చెంచు రవి అనిల్ అలాలి ఆడేళ్లు, పుల్లూరి రాజన్న రాకేష్ అనిల్ నవీన్ భూమన్న దాసరి రాజు అశోక్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# నూతన మద్యం పాలసీ 2025-2027లో రిటైలర్ మార్జిన్

**- మద్యం విక్రయాల్లో ఆర్డినరీ లిక్కర్ పైన 27% మార్జిన్,**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం)మీడియం, ప్రీమియం మరియు బీర్ ల పైన 20% మార్జిన్ ఉంటున్నాదనీ శ్రీ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారీ, నిర్మల్ తెలిపారు. 01.12.2023 నుంచి 30.09.2025 వరకు గెజిట్ సీరియల్ నెంబర్ 1 నుంచి 47 వరకు (22) నెలల కాలం లో ప్రతి మద్యం షాపు ద్వారా జరిగిన క్రయ విక్రయాలు జిల్లా ఎక్సైజ్ కార్యాలయం నోటీస్ బోర్డు లో పెట్టడం జరిగింది. అప్లికేషన్ దరఖాస్తులను జిల్లా కార్యాలయం లో ఉచితంగా ఇస్తామని తెలిపారు.దరఖాస్తులను అక్టోబరు 18 వరకు స్వీకరణకు గడువు ఉంది.అక్టోబరు 23న మద్యం దుకాణాల దరఖాస్తులను లాటరీపద్ధతి లో డ్రా ద్వారా ఎంపిక చేస్తారు. జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారు.ప్రతి దరఖాస్తుకు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, మరియు మూడు (3) కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు జత చేయాలి. ప్రతి దరఖాస్తు వెంబడి రూ.3,00,000/- (మూడు లక్షలు) దరఖాస్తు రుసుంగా నాన్ రిఫండబుల్ ఫీ చెల్లించాలి.ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉంటుంది.ఒకరు ఎన్ని మద్యం దుకాణాలకైనా దరఖాస్తులను వేయడానికి వకాశంకల్పించారు.డిడి లేద చలాన్లను “జిల్లా ప్రొహిబిషన్ మరియు ఏక్సైజ్ అధికారి, నిర్మల్ పేరు మీద డిస్టిక్ ప్రోబిడేషన్ అండ్ ఎక్స్చేంజ్ ఆఫీసర్ నిర్మల్ లేదా కమిషనర్ ప్రోబిడేషన్ అండ్ ఎక్స్చేంజ్ తెలంగాణ హైదరాబాద్ పేరున తీయాల్సి ఉంటుంది.దరఖాస్తు ఫారాలను జిల్లా ప్రొహిబిషన్ మరియు ఏక్సైజ్-అధికారి నిర్మల్, 2వ అంతస్తు. రూం నెం.13 లోని, ఐ డి ఓ సి కలెక్టరేట్, నిర్మల్ లొ దాఖలు చేయాలని ఒక ప్రకటన లొ తెలిపారు.మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఈ దిగువ ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.ఎండి అబ్దుల్ రజాక్,ఎక్స్చేంజ్ సూపర్డెంట్, డిపి అండ్ ఈవో 8712658774, నజీర్ హుస్సేన్ సిఐ బైంసా8712658790, ఎన్ రంగస్వామి సీఐ నిర్మల్ 8712658791 తదితర నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు

# 42శాతం బీసీ రిజర్వేషన్లు - ఉద్యమ కార్యాచరణ





సోమాజిగూడ, అక్టోబర్ 13(నిజం చెప్తాం): 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కై జస్టిస్ ఈశ్వరయ్య,రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు,విశారదన్ మహారాజ్,బాల్ రాజ్ గౌడ్ నేతృత్వంలో ”42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సాధన సమితి ఏర్పాటు. తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమవారం రోజు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో 42శాతం బీసీ రిజర్వేషన్లు - ఉద్యమ కార్యాచరణ అంశంపై మేధావులు, అడ్వకేట్లు, బీసీ సంఘులు, కుల సంఘాల నేతలు మాట్లాడుతూ. కేవలం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ తో మాత్రమే బీసీ రిజర్వేషన్లకు రక్షణ ఉంటుందని తాము మొదట్నుంచి చెబుతున్నామని వక్తలు ముక్తకంఠంతో చెప్పారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం అతి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా య రథయాత్ర చేసి ప్రజలను చైతన్యం చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ,బిజెపి బిఆర్ఎస్ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని వారు ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల కోసం కలిసి వచ్చే బీసీ, కుల సంఘాల నేతలతో ప్రత్యేకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. బీసీ రిజర్వేషన్ల కోసం అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని జస్టిస్ ఈశ్వరయ్య హెచ్చరించారు.రాజ్యాంగపరమైన రక్షణలు తీసుకోకుండా జీవోలతో రాజకీయ పార్టీలు డ్రామాలు చేస్తున్నాయని ఈశ్వరయ్య ధ్వజమెత్తరు. దేశంలోనే చాలా రాష్ట్రాలలో జీవోలతో రిజర్వేషన్లు తెచ్చే ప్రయత్నం జరిగిందని, వాటిని కోర్టులు కొట్టివేశాయని ఈ అనుభవముతోనే 9వ షెడ్యూల్లో చేర్చడం ఒకటే పరిష్కారమని, జీవోలతో ఎన్నికలు నిర్వహిస్తే వాటికి చట్టబద్ధత ఉండదని, కోర్టులు కొట్టివేస్తాయని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ టీ. చిరంజీవులు పేర్కొన్నారు. మండల్ కమిషన్ నుంచి నేటి వరకు బిజెపి బీసీ రిజర్వేషన్లకు దారుణంగా అడ్డుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తప్పనిసరిగా స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను వర్గీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు , రాచాల యుగేందర్ గౌడ్,మేకపోతుల నరేందర్ గౌడ్,ఎస్.దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపక సభ్యులు చామకూర రాజు, కెవి గౌడ్, ఎర్రమాద వెంకన్న నేత, కిరణ్ కుమార్, అవ్వారు వేణు, బైరు శేఖర్,లింగేష్ యాదవ్, బీసీ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం దేవరాజ్ గౌడ్, సింగం నాగేశ్వర్ గౌడ్,బత్తిని కీర్తిలతా, బొల్లంపల్లి ఆంజనేయులు, బొమ్మ రఘురాం నేత, కొండల్ గౌడ్, ఘోరా శ్యామ్, దాసు సురేష్, డాక్టర్ విజయకుమార్, అడ్వకేట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

హుజూర్ నగర్ అక్టోబర్ 13 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండలం.అనుముల గూడెం గ్రామానికి చెందిన షేక్. సైదులు(34) ఇటీవల అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. ఆ కుటుంబానికి లక్కవరం గ్రామంలో వరకు కలిసి చదివిన చిన్ననాటి స్నేహితులు అందరూ కలిసి తమ తోటి స్నేహితుడు %నా౧% సైదులు కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం చేయాలని అందరూ కలిసి 30,000/- రూ,,లు ఆర్థిక సహాయం సైదులు భార్య కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యుపిఎస్ లక్కవరం బ్యాచ్ మరియు ఫ్రెండ్స్ ఫ్రెండ్స్సామకూరి.నరసింహారావు,ఉపేందర్,.నాగేశ్వరరావు,రమేష్,మధుచారి,గోపయ్య, అబ్దుల్,రహీం,బాలసైసులు,గురవయ్య,నాగరాజు లు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

# శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి వారి భూములకు కౌలు చెల్లించాలి



హుజూర్ నగర్ అక్టోబర్ 13 నిజం చెబుతాం న్యూస్ పొందుబాట్ల ద్వారా దేవాలయ భూముల కౌలు పెంచాలి

హుజూర్ నగర్ పట్టణములోని దేవాదాయ శాఖకు సంబందించిన అతిపురాతనమైన స్థానిక శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు సంబందించిన భూములను కౌలుకు చేసుకునే రైతులు బకాయ యున్న వారు వెంటనే కౌలు చెల్లించాలని దేవాలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. శ్రీయుత కమీషనరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు కౌలు పెంపుదల గురించి పర్యవేక్షణాధికారి, దేవాదాయశాఖ నల్లగొండ సమక్షము లో సదరు దేవాలయములో 2025-26 నుండి 2027-28 (3) సంవత్సరముల కాలపరిమితికి కౌలు పెంపుదల గురించి రైతులతో సమావేశము ఏర్పాటు చేయుచున్నందున, అట్టి సమావేశానికి దేవాలయ భూములను కౌలుకు చేసుకునే కౌలుదారులందరూ హాజరు కావాలని ఆయన తెలిపారు. అంతేగాక ప్రస్తుతము కౌలుకు చేసుకొనే రైతులు దేవాలయానికి చెల్లించవలసిన కౌలు బకాయలను వెంటనే చెల్లించాలని లేని యెడల బకాయదారులను తొలగించి భహిరంగ వేలము ద్వారా వేరే వారికి కౌలుకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు

# మిర్చి రైతులకు... కన్నీరే మిగిలింది..





**- నీట మునిగిన వందలాది ఎకరాల.. మిర్చి పంట**
**- రైతులకు భారీ నష్టం...**

చర్ల అక్టోబర్ 13 (నిజం చెపుతాం) ఆదివారం రాత్రి నుండి ఉదయం 6 గంటల వరకు కురిసిన భారీ వర్షానికి ఎక్కడ చూసినా వరద నీరు ఏరులై పారింది. కారణంగా మిర్చి రైతులకు కన్నీరే మిగిలింది. మండలంలో గొమ్ముగూడెం. లింగాల మేడివాయ. ఆర్ కొత్తగూడెం. కొత్తపల్లి. గొంపల్లి. మొగళ్ళపల్లి. కొత్తూరు. వీరాపురం చింతకుంట గ్రామాల్లో మిర్చి పంటలు భారీ వర్షానికి నీట మునిగాయి. అప్పులు తెచ్చి ఇప్పటికే ఒక ఎకరానికి రైతులు. రూ 60. రైతులు నుండి 80 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. మొక్కలు గుబురుగా అయ్యేలోపు భారీ వర్షానికి పూర్తిగా నీట మునిగిపోవడంతో రైతన్నలు దిక్కు తోచని స్థితిలో పడ్డారు గత సంవత్సరం మిర్చికి ధర లేకపోవడంతో అప్పుల పాలయ్యారు. అప్పుల వారి నుండి తేరుకోక ముందే. అకాల వర్షం కారణంగా మిర్చి పైర్లు మునిగిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునిగిపోయిన మిర్చి తేరుకోవడం కష్టమేనని. మళ్లీ మిర్చి సాగు చేయాలంటే ఎకరానికి 15 వేల వరకు నారు కొని బడి అవుతుందని రైతులు తెలిపారు. ప్రభుత్వం నీట మునిగిన మిర్చపంట రైతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు

# సమయపాలన లేని సిరిసిల్ల డిపో బస్సులు



ఇల్లంతకుంట అక్టోబర్ 13(నిజం చెపుతాం) సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు సమయపాలన లేకుండా డిపోలోనే ఆలస్యంగా బయలుదేరడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిరిసిల్ల నుండి ఇల్లంతకుంట మీదుగా సికింద్రాబాద్ వెళ్లే బస్సు ప్రతిరోజూ డిపోలోనే ఆలస్యంగా ప్రారంభమవుతుంది సికింద్రాబాద్,హైదరాబాద్ వైపు ప్రయాణంలో సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసినప్పటికీ పరిస్థితి మారడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.ఇకపై అయినా సమయానికి బస్సులు బయలుదేరేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ సర్టిఫికెట్ సాధించిన సంస్థాన్ నారాయణపురం జిషాన్ పటేల్



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్13,(నిజం చెపుతాం):హైదరాబాద్లోని కత్రియా హొటల్లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్,ఆధ్వర్యంలో నిర్వహించిన టి టి టి డబ్ల్యూ ఎస్ 247వ బ్యాచ్ ట్రైనింగ్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిషాన్ పటేల్,కి ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ శ్రీ గంపా నాగేశ్వర్ రావు,కె. మాధవి,రామచంద్రుడు,ఎల్. రమేశ్,ఇన్చార్జ్ రమేశ్ పర్వతం,చేతులమీదుగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ సర్టిఫికేట్ ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మోటార్ తులసి కృష్ణ,మెంటార్ ఫ్రెండ్ శ్రీ ఉమర్,జిషాన్,ప్రతిభను అభినందించారు.ట్రైనింగ్ సమయంలో జిషాన్ పటేల్ చూపిన నాయకత్వ నైపుణ్యం,కమ్యూనికేషన్ స్కిల్స్,సానుకూల దృక్పథం అందరికీ ప్రేరణగా నిలిచాయని చెప్పారు.ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ తరఫున జిశాన్ కి భవిష్యత్తు కార్యక్రమాలలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ తొలి మాజీ స్పీకర్ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్13,(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్ ప్రస్తుత శాసనమండలిలో ప్రతిపక్ష నేత విశ్వబ్రాహ్మణ,బ్రహ్మశ్రీ సిరికొండ మధుసూదనా చారి,69 వ జన్మదిన వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయాలలో ఉన్నత పదవులు అధిరోహించాలని స్వర్ణకార సంఘం తరపున కోరుకుంటున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వర్ణ కార సంఘం మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ చారి,జిల్లా నాయకులు చోల్లోటి యాదగిరిచారీ,రాచకొండ యాదగిరి చారి,కట్ల భాస్కరాచారి రాచకొండ రామ్మూర్తి చారి,వజ్రాల వెంకటాచారి,కొండపర్తి వెంకటాచారి,సంబోజు సురేష్ చారి,కూరెళ్ళ జలంధర చారి,గుంటోజు కుమార చారి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు చింతకింది వెంకటేష్ సేవలు చిరస్మరణీయాలు



ఆలేరు అక్టోబర్ 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు చింతకింది వెంకటేష్ ఆరో వర్ధంతి సందర్భంగా ఘనంగా సభ నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో వెంకటేష్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చేనేత కార్మికుల హక్కుల కోసం చివరి వరకు పోరాడిన నాయకుడు చింతకింది వెంకటేష్ అని,ఆయన సేవలు చేనేత కార్మిక వర్గం మరువలేనివని పేర్కొన్నారు.ఎన్ని ఆటంకాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ,పద్మశాలి సామాజిక వర్గం మరియు చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ధృడ నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని వక్తలు స్మరించారు.ఈ సభకు చింతకింది రామానుజం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి మాట్లాడుతూ చింతకింది వెంకటేష్ నమ్మిన సిద్ధాంతాల పట్ల రాజీ పడకుండా చివరి ఊపిరి ఉన్నంత వరకు చేనేత కార్మికుల కోసం కృషి చేశారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఇప్పు రాష్ట్ర నాయకులు రాచకొండ జనార్ధన్,పద్మశాలి సంఘం జిల్లా నాయకులు ఆడెపు బాలస్వామి,మాజీ కౌన్సిలర్ బేతి రాములు,గుజ్జ అశోక్,బింగి నర్సింహులు,అంకం మల్లేష్,రేగోటి వెంకటేష్,రచ్చ సత్యనారాయణ,చింతకంది మార్కండేయ,ఎలగందుల యాదగిరి,గుజ్జ వెంకటేష్,కుటుంబ సభ్యులు చింతకింది సత్యనారాయణ,చింతకింది సిద్దులు,రాచర్ల నర్సింహులు,భోగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

**- కల్లు గీత కార్మిక సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు**

**- మారగోని శ్రీరా%శీ%మూర్తి గౌడ్.**



తుర్కపల్లి, అక్టోబర్ 13(నిజం చెపుతాం) :తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభ ఈనెల 28 న చౌటుప్పల్ లోని ఎస్ యం రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహా సభను విజయవంతం చేయాలని తుర్కపల్లి మండల కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీరా%శీ%మూర్తి గౌడ్ కల్లు గీత కార్మికులకు పిలుపునిచ్చారు సోమవారం నాడు ఇబ్రహీంపూర్,మంచి రోణి మామిన్లు కల్లు గీత కార్మికులతో కలిసి జిల్లా మహా సభ కరపత్రం విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్, తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం మండల నాయకులు,పల్లె కిష్టయ్య,మరియు తాటి కొండ బాల రాజు, తాటి కొండ లక్ష్మయ్య,బాలకృష్ణ,అశోక్,రాజు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి చేయూత



ఆలేరు, అక్టోబర్ 13 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన గౌడ మహిపాల్ ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందారు.మహిపాల్ నిరుపేద కుటుంబానికి చెందిన నేపథ్యంలో 1999%-%2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన అతని తోటి స్నేహితులు మహిపాల్ కుటుంబాన్ని పరామర్శించి,ఆ కుటుంబానికి చేయూతగా ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా స్నేహితులు కలసి రూ.23,000 నగదు, 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి ధైర్యం చెప్పి,భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొంగరి వెంకటేష్,బైరి నగేష్,చంద్రశేఖర్,గుర్రాల మహేందర్,వల్లెపు వెంకటేష్,దర్శనం కృష్ణ,మాసపేట సోమరాజు,పార్వతి రమేష్,దేవరకొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

**- తెలంగాణా యూత్ కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి**

డిండి అక్టోబర్ 13, నిజంచెపుతాం:జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై ఎలక్షన్ లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా యువజన కాంగ్రెస్ అధ్యర్యంలో నిర్వహించిన సభలో అభ్యర్థి నవీన్ యాదవ్ ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి ప్రశాంగించారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి జరుపుల లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ గార్కి గెలిపిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు అభ్యర్థి నవీన్ యాదవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు,



తెలంగాణా స్టేట్ ఇంచార్జ్ ఖాలీద్ మరియు యువజన కాంగ్రెస్ రాష్ట నాయకులు పాల్గొనడం జరిగింది.

# త్వరితగతిన జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం అక్టోబర్ 13, (నిజం న్యూస్)జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

త్వరితగతిన ఆరు నెలలోగా జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం అవుతున్న జడ్పి కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని,నిర్దేశిత గడువు ఆరు నెలల లోగా నిర్మాణ పనులు పూర్తి కావాలని అన్నారు.జెడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ నరేందర్,ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు,తహసీల్దార్ రాజయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి కిట్ ఆర్టికల్స్ పంపిణీ చేసిన సిపి

రామగుండం అక్టోబర్ 13, (నిజం న్యూస్) రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ సిబ్బందికి చలి, వర్షానికి,ఉన్ని దుప్పటి, వులేన్ జాకెట్,కాటన్ టీ-షర్ట్,రెయిన్ కోట్', 'స్పెషల్ పార్టీ సిబ్బంది కోసం హవర్ సాక్స్ (వాటర్ ప్రూఫ్)లను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సిబ్బందికి అందజేశారు.క్షేత్ర స్థాయిలో పనిచేసే పోలీసుల సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత నిస్తామని,వాతావరణ మార్పులు,శ్రమతో కూడిన విధులను దృష్టిలో ఉంచుకుని,ఈ వస్తువులను అందించినట్లు సీపీ తెలిపారు.ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు,కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో.. అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్,ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్,వామన మూర్తి,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**- ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ చేయాలి**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్, అక్టోబర్, 13,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్ )ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ తనిఖీ చేయాలని, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు.జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ , సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ లతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో ఈరోజు, రేపు, ఎల్లుండి, మూడు రోజులు ప్రత్యేక అధికారులు తనిఖీ నిర్వహించి, పరిసరాలను పరిశీలించి, పిల్లలతో కలిసి భోజనం చేసి, వసతి గృహాలలో ప్రస్తుత పరిస్థితులను గమనించాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేక అధికారులు వారి పర్యటన కార్యక్రమంలో పక్కాగా వసతి గృహాల నిర్వహణ తనిఖీలు చేసి నివేదికను సమర్పించాలని అన్నారు. విద్యార్థిని ,విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారిగా విద్యాబోధనలో అందించి ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు, షెడ్యూలు ప్రకారం నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించే ఈ విధంగా వసతి గృహాల ప్రిన్సిపల్లను, వార్డెన్లు, టీచర్లను ఆదేశించాలని ఆయన సూచించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులలో మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన ఎస్. నారాయణ ఎడ్జెర్ల గ్రామంలోని మండల ప్రజపరిషత్ ప్రాథమికోన్నత పాటశాలలో వివిధ పనులకు సంబందించిన పనులకు గాను ఎటువంటి మినహాయింపు లేకుండా బిల్లులను ఇప్పించగలరని కోరారు.బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా అడ్మిషన్ పొందిన జిల్లాకు చెందిన విద్యార్థుల తల్లి తండ్రులు తమ పిల్లలు ఈ స్కీం ద్వారా అడ్మిషన్ పొంది వివిధ ప్రైవేట్ పాటశాలల్లో చదువుతున్నారని అట్టి మా పిల్లల యొక్క ఫీజులు ప్రభుత్వం ద్వారా సకాలంలో చెల్లింపు జరగకపోవడం వలన విద్యార్థులను ప్రైవేటు పాటశాలల యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఉన్నతాదికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు జిల్లాపరిధి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గత 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంటిజెంట్ వర్కర్స్ 2021-2022 సంవత్సరము తర్వాత అప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి జీతభత్యాలు లేవని తమ యొక్క జీతభత్యాలు ఇప్పించగలరని కోరారు ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, గ్రౌండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, వెల్ఫేర్ అధికారిని సబిత, ఎస్సీ, బిసి వెల్ఫేర్ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, లిడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాఘవరెడ్డి, వినోద్, జిల్లాలోని మున్సిపల్ కార్యాలయల మేనేజర్లు, డిప్యూటీ తహసిల్దార్లు, అన్ని విభాగాల సిబ్బంది ఈ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అవసరమైన నిధులు తెస్తా.. జడ్చర్లను పూర్తిగా అభివృద్ధి చేస్తా

**వరద కాల్వల నిర్మాణానికి అదనపు నిధులు తీసుకొస్తా**



జడ్చర్ల అక్టోబర్ 13 (నిజం చెపుతాం)రూ.12.5 కోట్లలో పాత బజారుకు ప్రాధాన్యతనిస్తామరో రూ.70 కోట్లు తీసుకొచ్చేందుకు కృషి చేస్తా లే అవుట్లలో నిబంధనలకు విరుద్ధంగా గతంలో అనుమతులుమౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయకుండా తప్పించుకున్న రియల్టర్లుఅభివృద్ధి చేయని రియల్టర్లను ప్రజలు నిలదీయాలి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పట్టణంలో వరద నీటి కష్టాలను శాశ్వితంగా తొలగించడానికి అవసరమైన అదనపునిధులనుతీసుకువస్తానని, జడ్చర్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. వరద నీటి కాల్వల నిర్మాణం కోసం ఇది వరకే మంజూరైన రూ.14 కోట్లు కాకుండా, ప్రస్తుతం రోడ్లు, డ్రైన్ల కోసం రూ.12.5 కోట్లు కూడా మంజూరయ్యాయని, ఇవి కాకుండా మరో రూ.70 కోట్లు జడ్చర్ల అభివృద్ధి కోసం తీసుకురావడానికి కృషి చేస్తున్నానని వెల్లడించారు. జడ్చర్ల, బాదేపల్లి, కావేరమ్మపేట ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ప్రకటించారు.జడ్చర్లలో రూ.14 కోట్లతో చేపడుతున్న వరద కాల్వల (స్టామ్ వాటర్ డ్రైన్స్) నిర్మాణానికి అనిరుధ్ రెడ్డి సోమవారం శంఖుస్థాపన చేసి, నిర్మాణ పనులనుప్రారంభించారు.పట్టణంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ముంపునకు గురవుతున్న ప్రాంతాలకు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగానే ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియా ప్రతినిధులనుద్దేశించి మాట్లాడారు. పట్టణంలో వరద నీటి కష్టాలను పూర్తిగా తొలగించడానికి, వాన నీళ్లు రోడ్లపై నిలుకుండా చేయడానికి వరద కాల్వల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. దీనికోసం ప్రస్తుతం తీసుకొచ్చిన నిధులు కాకుండా అదనపు నిధులను తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు. పట్టణ ప్రగతి లో భాగంగా ప్రస్తుతం మంజూరైన రూ.12.5 కోట్ల నిధులలో రూ.5 కోట్లను పాత బజారు ప్రాంతానికే కేటాయించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ సందర్భంగా కొందరు రియల్ వ్యాపారుల పేర్లను ప్రస్తావిస్తూ తాము చేయాల్సిన పనులు చేయకుండా తప్పించుకుపోయిన రియల్టర్లను నడిరోడ్డున నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ కోనేటి పుష్పలత, కమీషనర్ లక్ష్మారెడ్డి, ఇతర కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# రేపు నన్నూ చంపొచ్చు!

**- సర్పంచ్ పదవి కోసం సొంత తమ్ముడినే చంపేశారు**

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



జడ్చర్ల అక్టోబర్ 13 (నిజం చెపుతాం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని ఇందుకు అంతా సిద్ధం అయిందని జరుగుతున్న ప్రచారంపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. 'ఇక్కడ ఇప్పటివరకు ఫ్యాక్షన్ రాజకీయాలు లేవు. సర్పంచ్ పదవి కోసం సొంత తమ్ముడినే హత్య చేశారు. రేపు ఎమ్మెల్యే పదవి కోసం నన్ను కూడా చంపొచ్చు' అంటూ హాట్ కామెంట్స్ చేశారు. ఇలాంటి వారి కోసం జెడ్ కేటగిరీ సెక్యూరిటీ అడగాలా? అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు మేము ఓడిపోవాలని ప్రయత్నం చేసినవారిని పార్టీలోకి తీసుకోవడాన్ని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలెవరూ ఒప్పుకునే పరిస్థితి లేదన్నారు. వారికి కనీసంఅపాయింట్మెంట్ కూడా దొరకదని, కావాలనే ఇలాంటి లీకులు ఇస్తూ చిల్లర రాజకీ యాలు చేస్తున్నారని అనిరుధ్ రెడ్డి మండిప డ్డారు. పార్టీకి ద్రోహం చేసినవారిని తిరిగి పార్టీలో చేర్చుకోవడంపై ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్ క్లారిటీతో ఉన్నారన్నారు. కాగా ఎర్ర శేఖర్రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ను వీడి బీఆర్ఎస్లో చేరారు.

# సి.పి.ఆర్ పై అవగాహన కార్యక్రమం




రామగుండం అక్టోబర్ 13, (నిజం న్యూస్) ప్రజల ప్రాణాలకు రక్షకం (13 అక్టోబర్ 2025) ప్రభుత్వ జూనియర్ కాలేజ్, పెద్దపల్లిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ ఆధ్వర్యంలో.. సి.పి.ఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బందితో కలిసి,సిపిఆర్ పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో..డా. వాణిశ్రీ మాట్లాడుతూ...ఆకస్మికంగా గుండె ఆగిపోయిన వ్యక్తిని గమనించిన వెంటనే శ్వాస కొనసాగుతున్నదా లేదా పరిశీలించాలి.వెంటనే 108 కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయడంతో గుండె ఆగిన వ్యక్తికి పునర్జీవనం కల్పించవచ్చు.ఇది సాధారణ పౌరులు కూడా నేర్చుకొని,అవసరమైన సమయంలో ప్రాణాలు కాపాడ గలిగే విధంగా.. ఉపయోగపడుతుంది అని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమాన్ని,అక్టోబర్ 13 నుండి,17వ తేదీ వరకు,వివిధ కార్యక్రమాల ద్వారా..జరుపుతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో..ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్.రాజమౌళి,డా.బి. శ్రీరాములు,డా.బి.కిరణ్ కుమార్,వైద్యాధికారి డా.లక్ష్మీ భవానీ,కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి,ఎన్సిడి సిబ్బంది టీ.రాజేశం,ఏ. మధుసూదన్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాట యోధులను విస్మరించటం తగదు

**- శ్రీరామసాగర్ రెండోదశ ప్రాజెక్టు కు బి.ఎన్ గారి పేరు నామకరణం చేయాలి .**
**- ఎం సిపిఐ (యు) పార్టీ నేతల డిమాండ్ .**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 13(నిజం న్యూస్)శ్రీరామ్ సాగర్ రెండవ దశ ప్రాజెక్టుకు నల్లగొండ జిల్లా మాజీ ఎంపీ , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి పేరు నామకరణం చేయాలని ఎం సిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా ,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు .ఈరోజు నర్సంపేట ఆర్డీఓ గారి ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎన్ గారు తన జీవితమంతా ప్రజల కోసమే త్యాగం చేశారని , నాలుగున్నర లక్షల ఎకరాలకు నీరు అందించే ఈ ప్రాజెక్టు సాధన కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని , అలాంటి వారి త్యాగాన్ని గుర్తించకుండా , ఆ ప్రాజెక్టు కు కాంగ్రెస్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి పేరు పెడతామని ముఖ్యమంత్రి ప్రకటించటం సరికాదన్నారు . పీడిత ప్రజల అభ్యున్నతి కోసం త్యాగం చేసిన బిఎన్ గారి పేరు నామకరణం చేసి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండేలా , ముఖ్యమంత్రి గారు పునః పరిశీలన చేసి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు . లేనియెడల ప్రజలను సమీకరించి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో టౌన్ నాయకులు భైరబోయిన నర్సయ్య , గనిపాక బిందు , కళ్లెపెల్లి రాకేష్ పాల్గొన్నారు .

# శ్రీశ్రీ పశువైదేశ్వర స్వామి ఆలయంలో అగ్నిగుండాల కార్యక్రమం



జడ్చర్ల అక్టోబర్ 13 (నిజం చెపుతాం) జడ్చర్ల మండలంలోని కురవాడ పల్లె గ్రామంలో ఉన్న శ్రీశ్రీ పశువైదేశ్వర స్వామి వారి ఆలయంలో ఈరోజు ఉదయం (సోమవారం) అగ్నిగుండాల కార్యక్రమంఘనంగానిర్వహించబడింది. ఈ కార్యక్రమం స్వామి వారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో జరిగింది.ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శివ పార్వతి కళ్యాణ మహోత్సవం కూడా ఇదే సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించబడింది.కళ్యాణ దాతలు రమాదేవి (శ్రీశైలం) విజయమ్మ సుదర్శన్ రెడ్డిఅలయ కమిటీ సభ్యులుచైర్మన్ గోపాల్ ముదిరాజ్.పర్వతాల్ ముదిరాజ్.కైలాస్ జవాన్.యాదయ్య.మల్లేష్.శివ.టి. శ్రీనివాసులుఈ శుభకార్యంలో పాల్గొన్న భక్తులకు స్వామి వారి కృప ఎల్లప్పుడూ ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# అక్టోబర్ 16న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్**

రామగుండం అక్టోబర్ 13, (నిజం న్యూస్)జిల్లాలోని నిరుద్యోగ యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 16 న గురువారం రోజున, రూమ్ నెంబర్,225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు,జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపోలో..ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఫార్మసిస్ట్,ట్రైనీ ఫార్మసిస్ట్,ఫార్మసీ అసిస్టెంట్,రిటైల్ ట్రైన్ మొత్తం50 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్,ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు,ఫార్మసీ అసిస్టెంట్,రిటైల్ ట్రైన్ పోస్టులకు 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని,వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు.ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 16 న,ఉదయం11గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్.225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు..సెల్: 8247656356, 7207917714, 8985336947, 8121262441ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం






**- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మి**

తొర్రూరు టౌన్ అక్టోబరు 13(నిజం చెప్పుతాం)వ్యక్తిగత పరిశుభ్రతం పాటు పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మి అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండలో మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం 3వ రోజున ఉదయం 5:30 గంటలకు శారీరక వ్యాయామ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మి వాలంటీర్లకు శారీరక వ్యాయామ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో శుభ్రత కార్యక్రమం ఘనంగా మునుకుంట్ల యాదలక్ష్మి గారి ఆధ్వర్యంలో 50 మంది వాలంటీర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాస్పిటల్ ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతం, రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళ మొక్కలను తొలగించి పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పారు. సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనానికి దోహదని, కావున ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకొని ఇంటి ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ళమొక్కలను తొలగించుకోవాలని సూచించారు. వయ్యారిభామ వంటి మొక్కల నుండి విడుదల అయ్యే పరాగరేణువుల వల్ల శ్వాస సంబంధమైన వ్యాధులు కలుగుతాయని కావున హానికరమైన మొక్కలను తొలగించుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను ఆరోగ్య సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చైతన్య, రజిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పూజ, లావణ్య, భవాని, శ్రావ్య, మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పథకం సంబంధించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్






**- తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు మహంకాల సాయి మల్లు**

తొర్రూరు అక్టోబర్ 13 (నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోసోమవారం పాఠశాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తర్వాత తొర్రూర్ డివిజన్ ఆర్డీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి బెస్ట్ అవైలబుల్ పేరెంట్స్ కమిటీ డివిజన్ అధ్యక్షుడు మహంకాళి సాయి మల్లు , డివిజన్ ప్రధాన కార్యదర్శి హెచ్ మహేందర్ , కోశాధికారి శివార్ల నగేష్ బాబు , పెద్ద వంగర బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య , నరసింహుల పేట మాజీ జెడ్పిటిసి ధర్మారపు వేణు , ఆంజనేయులు , వేర్పుల ఐలయ్య , అశోక్ గారు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు హెచ్ యాకయ్య , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అమీర్ ,ఆడెపు కిషోర్ , రవి, వెంకన్న,పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని ప్రజావాణిలో వినతి



తొర్రూర్ అక్టోబర్ 13(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో తనకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కోరుతూ తొర్రూర్ విలేకరి పెందోట కిషన్ రావు సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియాలో విలేకరి వృత్తి లో కొనసాగుతూ అక్రిడేటేషన్ కార్డు కలిగి ఉన్నప్పటికీ నాకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించకపోవడం బాధాకరం అని అన్నారు. తొర్రూర్ పట్టణం లోని స్థానిక అన్నారం రోడ్డులోని సర్వేనెంబర్ 117 లో బిలో పావర్టీ కింద 56 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు జర్నలిస్టులకు మంజూరు చేయగా అందులో 49 మంది జర్నలిస్టులకే ఇల్లు కేటాయించడం జరిగింది. మిగిలిన ఏడు ఇళ్లలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని, నిరుపేద కుటుంబానికి చెందిన తనకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించి ఆదుకోవాలన్నారు. పలుమార్లు కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో వినతి పత్రాలు అందజేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కోరారు.

# తొర్రూరు లయన్స్ క్లబ్‌కు టాప్ ఫర్ఫార్మెన్స్ అవార్డు

**- జిల్లా ఉత్తమ క్లబ్ గా గుర్తింపు**




తొర్రూరు అక్టోబర్ 13(నిజం చెప్పుతాం)సేవా కార్యక్రమాల నిర్వహణలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొర్రూరు లయన్స్ క్లబ్ మేటి క్లబ్ గా నిలిచింది. ఉమ్మడి జిల్లాలోని 77 క్లబ్ లలో ఉత్తమ పనితీరు కనబరిచిన క్లబ్ గా తొర్రూరు లయన్స్ క్లబ్ నిలిచింది.తాజాగా హనుమకొండలో లయన్స్ క్లబ్ త్రైమాసిక పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన తొర్రూరు లయన్స్ క్లబ్ ఫస్ట్ బెస్ట్ టాప్ ఫర్ఫార్మెన్స్ పురస్కారం అందుకుంది.లైన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సూర్ణం రామ నర్సయ్య ఆధ్వర్యంలో మూడు మాసాల్లో 300 పైచిలుకు సేవలు అందించినందుకు గాను తొర్రూరు క్లబ్ కు ఈ పురస్కారం దక్కింది.ఎల్సీఐఎఫ్ ఏరియా ప్రతినిధి దీపక్ భట్టాచార్య,జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ఉప గవర్నర్లు నరహరి సుధాకర్ రెడ్డి,పుట్ట హరికిషన్ రెడ్డి, మాజీ గవర్నర్లు కుందూరు రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావుల సమక్షంలో డాక్టర్ రామ నర్సయ్య పురస్కారాన్ని అందుకున్నారు. సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని, అవసరార్థులకు సేవలు అందించడంలో క్లబ్ ఎప్పుడూ ముందు ఉంటుందని జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య తెలిపారు.డాక్టర్ రామ నర్సయ్య ఉత్తమ నాయకునిగా వ్యవహరిస్తూ తొర్రూరు లయన్స్ క్లబ్ ను ఉత్తమంగా నిలిపారని, సేవల వేగం పెంచారని కొనియాడారు. పిజిడి, ఆర్ సి,జెడ్ సిలు డాక్టర్ రామ నర్సయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్యాట్ డాక్టర్ పి.కిరణ్ కుమార్,జిల్లా ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న,డాక్టర్ శారద,రీజియన్ చైర్మన్ దామెర సరేష్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్,ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు వేణుగోపాల్, క్లబ్ సెక్రటరీ మూడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, క్లబ్ ఫాస్ట్ సెక్రెటరీ తమ్మి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు ప్రభుత్వ పథకాల ద్వారా..రుణాలు మంజూరుకు బ్యాంకులు సహకరించాలి

**- అదనపు కలెక్టర్**

రామగుండం అక్టోబర్ 13, (నిజం న్యూస్)స్వశక్తి సంఘాలకు, వీధి వ్యాపారులకు ప్రభుత్వ పథకాల ద్వారా..రుణాలు మంజూరు చేసి,ఆర్థికంగా.. నిలదొక్కుకునేందుకు బ్యాంకు అధికారులు సహకరించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి)జె.అరుణ శ్రీ అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో.. సోమవారం పట్టణ స్థాయి బ్యాంకు అధికారుల కమిటీ(టి ఎల్ బి సి)సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో..ఆమె మాట్లాడుతూ... సీనియారిటీ ప్రాతిపదికన స్వశక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ,వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి రుణాలను మొదటి,రెండవ,మూడవ విడతలు సకాలంలో మంజూరు చేయాలని కోరారు.లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడంతో.. పాటు ఋణ ప్రక్రియ పూర్తి చేయడానికి అనుకూలంగా ఉండడానికై బ్యాంకులో లబ్దిదారుల డాక్యుమెంట్లు కూడా సకాలంలో సమర్పించాలని అన్నారు.రుణాలను రికవరీ చేయడంలో.. బ్యాంకు అధికారులకు సి ఓ లు,ఆర్ పి లు సహకరించాలని అన్నారు.ప్రభుత్వం విధించిన లక్ష్యం ప్రకారం రుణాల మజూరుకు బ్యాంకు అధికారులు సహకరించాలని, కోరారు.ఎస్ హెచ్ జి లు/ఎస్ ఎల్ ఎఫ్ లు చురుగ్గా పని చేసేలా చూడాలని అన్నారు.తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడేందుకు వ్యాపార యూనిట్లు స్థాపించుకునే..దిశగా, స్వశక్తి మహిళలను చైతన్య పరచాలని అన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత ఉన్న ప్రతి స్వశక్తి సంఘానికి,వీధి వ్యాపారికి బ్యాంకర్లు రుణం ఇవ్వాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి హెచ్ వెంకటేష్ అన్నారు.స్వశక్తి సంఘ సభ్యులు బ్యాంకు రుణం పొందడంలో ఇబ్బందులు ఎదురయితే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,మెప్మా టి ఎం సి మౌనిక, బ్యాంకు అధికారులు శ్రావణ్ కుమార్,ఎన్. కిషన్ రెడ్డి,నిషాని ఝా,విష్ణు కుమార్,డి. వె%శీ%కటి,యేగో%శీ%కర్ , నరేష్,ఎం ఎస్ రాజ్,లవ్ కుమార్,స్వాతి,జి, భీమేష్,సి ఓ లు ఊర్మిళ,ప్రియ దర్శిని, శమంత,ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



# హెడ్ కానిస్టేబుల్ నుండి ఏ.ఎస్.ఐ గా పదోన్నతులు

**- శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్, అక్టోబర్,13 (నిజం న్యూస్) హెడ్ కాన్స్టేబుల్ నుండి ఏ.ఎస్.ఐ గా పాదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ మర్యాదపూర్వకముగా కలిసిన ఏ.ఎస్.ఐ లు,ఖమ్మం కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు ఏ.ఎస్.ఐలు గా పాదోన్నతి పై మహబూబాబాద్ జిల్లా కు వచ్చి ఈరోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ను మర్యాదపూర్వకముగా కలిసిన ఎం.కృష్ణ మూర్తి, వి.లక్ష్మయ్య, ఎం.గౌస్.

# డయాబెటిక్, రక్తపోటు రోగి కి 108 సిబ్బంది సమయస్ఫూర్తి సహాయం

**- వాగు నీరు మధ్యలోనూ 108 సిబ్బంది బుచ్చిరెడ్డి, నగేష్ చాకచక్యంతో రోగిని రక్షించి ఆసుపత్రికి తరలింపు**



కొత్తగూడ మండల రిపోర్టర్ అక్టోబర్ 13(నిజం న్యూస్)నర్సిగూడెం గ్రామానికి చెందిన ఈర్ప వీరాస్వామి (వయసు 56) గారు కొంతకాలంగా డయాబెటిస్ మరియు రక్తపోటుతో బాధపడుతున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో ఆయన కోమాట్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.అక్కడ వైద్య సిబ్బంది ఆయన పరిస్థితి తీవ్రంగా ఉండటంతో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం అందించారు.ఈ సందర్భంగా గంగారాం 108 అంబులెన్స్ సిబ్బంది కోమాట్లగూడెంకు బయలుదేరి వస్తున్న క్రమంలో కాటినగరం బ్రిడ్జ్ వద్ద వాగు నీరు ఎక్కువగా రావడంతో పరిస్థితి క్లిష్టంగా మారింది. అయితే వారు చాకచక్యంగా, పై అధికారుల సూచనల మేరకు వ్యవహరించి, రోగిని సురక్షితంగా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తి, సేవాస్ఫూర్తి స్థానికుల ప్రశంసలు అందుకుంది.నా

# కారును ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు

**- కారులోని ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు**

చౌటుప్పల్,అక్టోబర్13(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల పరిధిలో కారును వెనుక నుంచి ప్రైవేట్ బస్సు ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది.ఎస్ఐ కే. ఉపేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ మండలం జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బొంత నరసింహ్మా తన స్నేహితుడు పల్లపు రాజు ఇరువురు కలిసి తేదీ 13.10.2025 టిఎస్ 07ఎఫ్ డబ్ల్యూ 4661 నెంబర్ గల బ్రీజా కారులో నెల్లూరు నుండి హైదరాబాద్ వెళుతుండగా మార్గ మధ్యలో చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం గ్రామ పరిధిలోకి రాగానే ఉదయం సుమారు 5:40 గంటల సమయంలో వారి వెనక నుండి వస్తున్న ఏపి07టిఎం5713 నెంబర్ గల మార్నింగ్ ట్రావెల్ బస్సు దాని డ్రైవర్ అతివేగంగా,అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి కారుకి వెనుక నుండి ఢీకొట్టాడు.కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.బొంత నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఉపేందర్ రెడ్డి తెలిపారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్





సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్13,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామానికి చెందిన ఓర్సు దశరథ,కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్,తక్షణ సహాయంగా ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.ఈ నేపద్యం లో నేడు మృతుని కుమార్తె గంగోత్రి భవిష్యత్తు కోసం ప్రతి నెల 3000/%-% వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ నందు డిపాజిట్ చేయనున్నారు.అదేవిధంగా అమ్మాయి భవిష్యత్తు కు పూర్తి బాధ్యత తమదేనని ఈ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇన్చార్జి గా మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.



దేవరకొండ అక్టోబర్ 13 నిజంచెపుతాం: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా ఇన్చార్జిగా నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ ను ఎంపిక చేయడంజరిగింది .ఇందులోభాగంగా బోరబండ, సాయిబాబా నగర్, లో మూడు బూతులకు ఇంచార్జీ గా నియమించడం జరిగింది జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిమాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలనిఅన్నారు. బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ నా జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికకు పార్టీ తనను ఇన్చార్జిగా నియమించినందుకు బి ఆర్ఎస్ పార్టీ అధిష్టానికి ధన్యవాదాలు తెలిపారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగాఉండాలి

**-యాదగిరిగుట్ట సీఐ భాస్కర్**

**-సైదాపురంలో ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు**




యాదగిరిగుట్ట,అక్టోబర్13(నిజంచెపుతాం) సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని యాదగిరిగుట్ట సీఐ భాస్కర్ అన్నారు.సోమవారం మండలంలోని సైదాపురం గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలు బాగా పెరిగాయని,ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.వాట్సాప్ లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని, సోషల్ మీడియా వల్ల జరుగుతున్న ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ లు అని కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.సీసీ కెమెరాలు, 112 టోల్ ఫ్రీ నెంబర్ యొక్క విశిష్టతను వివరించారు. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే వెంటనే 1930 ఫిర్యాదు చేయలన్నారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వద్దని, ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ



చౌటుప్పల్,అక్టోబర్13నిజం చెపుతాం):విద్యార్థులు చదువుతోపాటు వివిధ రకాల పోటీల్లో రాణించాలంటే లక్ష్య సాధనతో పాటు నిరంతర కృషి చేయాలని చింతలగూడెం మాజీ ఉప సర్పంచ్ ముస్కు అంజిరెడ్డి అన్నారు.చింతలగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు క్రికెట్ బ్యాట్, చెస్ బోర్డ్స్,ఫుట్ బాల్,రింగ్ బాల్స్,వాలీబాల్స్,వివిధ రకాల ఆట వస్తువులు చింతలగూడెం మాజీ ఉపసర్పంచ్ ముస్కు అంజిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి పౌరులు సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంత ఉంటుందని అన్నారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ కంటి కిషోర్,ఎర్నం శీను, ప్రధానోపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ







**- దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

**- ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం)ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...ఓట్ చోరీ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు, ఓటు చోరీ కి పాల్పడి దేశంలో బిజెపి గద్దెనెక్కిందని, మోడీ పాలనలో ప్రజా స్వామ్యం ప్రమాదంలో ఉందని, బిజెపి ప్రభుత్వం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తుందని అన్నారు.అనంతరం చిన్నచింతకుంట మండలం అమ్మపూర్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే జియంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# క్యాటరింగ్ బిల్లు చెక్కును దుర్వినియోగం చేశారంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు..

**- కాంట్రాక్టర్ ఎండి.సల్మాన్**



గూడూరు ప్రతినిధి అక్టోబర్ 13 నిజం చెబుతాం గూడూరు మండలంలో క్యాటరింగ్ టెండర్ బిల్లు చెక్కును తనకు తెలియకుండా వేరే వారి పేరుతో విత్‌డ్రా చేశారంటూ కాంట్రాక్టర్ మహమ్మద్ సల్మాన్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ని కలిసి ఫిర్యాదు చేశారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన మహమ్మద్ సల్మాన్ గూడూరు మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో 2024%-%25 విద్యా సంవత్సరానికి క్యాటరింగ్ టెండర్ కాంట్రాక్టర్‌గా పనిచేశారు. విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు విధి నిర్వర్తించినప్పటికీ, రూ.75,000/- రూపాయల ఇఎండి మొత్తాన్ని ఇప్పటికీ ఇవ్వలేదని ఆయన తెలిపారు.ఏప్రిల్ నెల బిల్లుకు సంబంధించిన చెక్కును తమకు తెలియకుండానే పాఠశాల ప్రిన్సిపాల్ వేరే వ్యక్తి పేరుతో రాయించి విత్‌డ్రా చేసుకున్నారని మార్చ్ వరకు బిల్లులు తమ పేరుతో ఇచ్చారని ఏప్రిల్ బిల్లు మాత్రమే ఇలా దుర్వినియోగం చేశారని సల్మాన్ ఆవేదన వ్యక్తం చేశారు తన బిల్లును అన్యాయంగా మళ్లించిన పాఠశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకొని,తమకు రావలసిన మొత్తాన్ని వెంటనే చెల్లించి తమకు న్యాయం చేయాలనీ జిల్లా అడిషనల్ కలెక్టర్ కి విన్నవించారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించాలి

**- జిల్లా ఎస్పీరావుల గిరిధర్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం)ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 05 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదుల్లో 05 - భూతగాదాల ఫిర్యాదులు01 - భార్య భర్తల ఫిర్యాదులు04 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించండి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్ రంజిత్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహా సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదు లు, సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 34 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రపంచ ప్రమాణాల దినోత్సవం..




**- శంకర్ లాల్ చౌరాసియా**

**చైర్మన్ తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాట్కో)**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం)ప్రపంచ ప్రమాణాల దినోత్సవం 14 అక్టోబర్ 2025 ఈ సంవత్సరం (నినాదం) థీమ్:- "మెరుగైన సమాజం కోసం, భాగస్వామ్య దృష్టి" ప్రపంచవ్యాప్త శాస్త్రజ్ఞుల నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు, ప్రమాణాలను అభివృద్ధి పరుస్తూన శాస్త్రజ్ఞులను అభినందిస్తూ గౌరవించుకోవడం జరుగుతుంది, పరిశ్రమలలో ప్రమాణీకరణ యొక్క ప్రాముఖ్యత నియంత్రణ సంస్థలు వినియోగదారులలో అవగాహన పెంపొందించడం కోసం ముఖ్యమైన మూడు సంస్థలు (ఐఎస్ఓ) ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ (ఐ ఈ సి) ఇంటర్నేషనల్ ఎలక్ట్రో కమిషన్,(ఐ టి యు) ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్ యూనియన్ సంస్థల శాస్త్రజ్ఞుల పరిశోధనలకు అభినందనలు తెలుపుకుంటూ గౌరవించుకోవడం ఈ 14 అక్టోబర్ యొక్క ప్రాముఖ్యత గా చెప్పుకోవచ్చు ప్రమాణాల అభివృద్ధి అనేది ఒక నిర్మాణాత్మక ప్రక్రియ ఒక ప్రమాణాన్ని రూపొందించడం కోసం కనీసం మూడు సంవత్సరాల వ్యవధి పడుతుంది ఈ ప్రక్రియ బహిరంగంగా, పారదర్శకంగా, ఏక అభిప్రాయ కమిటీగా కలసి పనిచేస్తుంది ప్రమాణాలను రూపొందిస్తుంది ప్రపంచ సంస్థల పరస్పర సహకారంతో కార్యకలాపాలను నిర్వహించడం విశ్వాస నియత పెంపొందించడం స్థిరమైన అభివృద్ధి పథంలో నడిపించడం కోసం బహు భాగస్వాముల పరస్పర సహకారం కోరడం జరుగుతుంది, ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి యువ శాస్త్రవేత్తల అవిష్కరణ లు స్థిరమైన భవిష్యత్తు కోసం పరిష్కారాలను రూపొందించడానికి ప్రపంచ సంస్థలు బలోపేతం అవ్వడం కోసమే ఒక ఛాలెంజ్ గా శాస్త్రవేత్తలు సభ్యులు ప్రపంచ దేశాలు ఎస్ డి జి -17 గోల్ గా పెట్టుకున్నాయి 2030 నాటికి,మన భారతదేశం విషయానికి వస్తే మన భారత దేశంలో కూడా ఐ ఎస్ ఐ బి ఐ ఎస్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ సంస్థ విశేషంగా కృషి చేస్తుంది ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్, బంగారు వెండి నగల నాణ్యత ప్రమాణాలు హాల్ మార్క్, సి ఎస్ ఆర్ ,గుర్తులతో కొన్ని ప్రమాణాలను రూపొందించడం జరిగింది వాటిని సునాయాసంగా ప్రతి ఒక్కరు తనకి చేసుకునే విధంగా బి ఐ ఎస్ కేర్ యాప్ రూపొందించడం జరిగింది ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ బంగారు ఆభరణాల ప్రమాణీకరణ కలిగి ఉన్నాయా లేవా నిర్ధారణ చేసుకోవడానికి వినియోగదారులకు ఎంతో ప్రయోజన కారిగా ఉంది అంతేకాకుండా నూతనంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి నాణ్యత ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులను ఎలా ఉత్పత్తి చేయాలా నాణ్యత ప్రమాణాలతో అనే విషయాన్ని కూడా సూచిస్తున్నాయి అంతేకాకుండా విద్యార్థులకు బాల్య దశ నుండి నాణ్యత ప్రమాణాల గురించి అవగాహన కల్పించడం కోసం పాఠశాలల్లో కళాశాలలో స్టాండర్డ్ క్లబ్స్ ఏర్పాటు చేయడం వినియోగదారుల సంఘాలతో కలిసి సదస్సులు సమావేశాలు ఏర్పాటుచేసి వినియోగదారులలో చైతన్యాన్ని తీసుకురావడం కోసం విశేషంగా కృషి చేస్తున్నా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ప్రపంచ పౌరువమైనటువంటి మనము నాణ్యత ప్రమాణాల విషయంలో కాంప్రమైజ్ అవ్వకుండా నాణ్యత ప్రమాణాలు కలిగిన వస్తువులను ప్రోత్సహించుదాము అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛమైన గాలి, నీరు ఆహారం, నాణ్యమైన విద్య, వైద్యం, ప్రతి ఒక్కరూ అభివృద్ధి పదంలో నడిచే ప్రపంచ నిర్మాణం కోసం కృషి చేద్దాం.

**అందరికీ ప్రపంచ ప్రమాణాల దినోత్సవ శుభాకాంక్షలు**

**.మీ శంకర్ లాల్ చౌరాసియా చైర్మన్రై**

**తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల**


**సంఘాల సమాఖ్య (క్యాట్కో)**

## అచ్చంపేట గ్రామంలో దుర్ఘటన- మూడేళ్ల బాలిక మృతి



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ అక్టోబర్ 13నిజాంసాగర్ మండలంఅచ్చంపేట గ్రామానికి చెందిన మూడు సంవత్సరాల మధురశ్రీ అనే బాలిక దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది.ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం, మధురశ్రీ తండ్రి సత్యనారాయణ ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో, అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ తన అశోక్ లేలాండ్ వాహనం తో ఇంటికి వస్తుండగా, బాలిక అకస్మాత్తుగా పరిగెత్తుకుంటూ వచ్చి వాహనం కింద పడింది.వాహనం వెనుక టైరు బాలికపైకి వెళ్లడంతో తీవ్రంగా గాయపడిన ఆమెను తక్షణం ఎల్లారెడ్డి వెంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం ఇంటికి తీసుకువచ్చినప్పటికీ, ఆరోగ్యం క్షీణించడంతో తిరిగి ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటనపై మధురశ్రీ తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కాలిపోయిన సర్టిఫికెట్లు



లోకేశ్వరం,అక్టోబర్ 12 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామానికి చెందిన సింది నర్సింగరావు తండ్రి యశ్వంతరావు నివాసము గృహం ఇంటి నంబర్ 3-97/1 గల కూన ఇల్లు విద్యుత్ షాక్ వల్ల దగ్ధమైంది.ఇట్టి ప్రమాదంలో ఐదు కుంటల్ల బియ్యము రెండు కుంటలు పత్తి, నగదు లక్ష రూపాయల మరియు బంగారం ఈ యొక్క ఇంట్లో అతని యొక్క పెద్ద కుమారుడు కోడలు ఉంటున్నారు. వారి కోడలు అంగన్వాడి టీచర్ వారి యొక్క సర్టిఫికెట్స్ కూడా దగ్ధమయ్యాయి ఆమె పేరు సిందే సురేఖ ఆమె భర్త వేణుగోపాల్. ఉద్యోగరీత్యా ఎప్పుడైనా ఒరిజినల్ సర్టిఫికెట్లు అడిగితే చూపించలేని పరిస్థితిలో ఉన్నట్టు వారు తెలిపారు.

## ఆర్జీయూకేటీలో రోడ్డు భద్రతపై అవగాహన



అక్టోబర్ 13 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) లైసెన్స్ ఉంటేనే బండి నడపండి రోడ్డు భద్రతపై ఆర్జీయూకేటీలో మీటింగ్ ఆర్జీయూకేటీ బాసరా క్యాంపస్‌లో 'రోడ్డు భద్రత పౌరుల విధి' అనే అంశంపై సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సర్వేజనా ఫౌండేషన్ (హైదరాబాద్) సహకారంతో కార్యక్రమం జరిగింది.అధ్యాపకురాలు శాంతి జగదీశ్వరి మాట్లాడుతూ, జీవితం విలువైనదని, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని కోరారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలి, మద్యం తాగి వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు. ట్రిపుల్ డ్రైవింగ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు సరిగా పాటిస్తే వారి కుటుంబానికి భరోసాగా ఉండొచ్చని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల చేత రోడ్డు భద్రతను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, ఇంజనీరింగ్ మూడో సంవత్సరం విద్యార్థులు, ల్యాబ్ స్టాఫ్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ విజేతకు అభినందనలు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి మండల పరిధిలో గల రాయదుర్గం లోని నాగార్జున హై స్కూల్ 10వ. తరగతి చదువుతున్న భానుతేజ అనే విద్యార్థి ఈ నెల 10, 11, 12వ తేదీలలో వరంగల్ లో జరిగిన 69వ. ఎస్ జి ఎఫ్ నేషనల్ స్థాయిలో జరిగిన అండర్ 17 బాక్సింగ్ ఫోటీల్లో బంగారు పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భరత్ కుమార్ విద్యార్థిని తల్లిదండ్రులు యాదయ్య దంపతులతో పాటు విద్యార్థిని కూడా సన్మానించారు. ఈ నెల 27 న హిమాచల్ రాష్ట్రంలో జరిగే నేషనల్ పోటీల్లో పాల్గొననున్నట్లు, అక్కడ కూడా విజయం సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# బాణసంచా విక్రయదారులు పోలీసు అనుమతి తప్పనిసరి






**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**- బాణసంచా విక్రయదారులపై పోలీసుల ప్రత్యేక నిఘా**

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం)**

ప్రజల భద్రత, క్షేమం దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయాల కోసం డివిజినల్ స్థాయి పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా నిల్వచేసిన, తయారుచేసిన, దుకాణాలను నెలకొల్పిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా విక్రయాలు జరిపినా, ప్రేలుడు పదార్థాల చట్టం -1884 మరియు రూల్స్-1933 సవరణ 2008 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పండుగ సందర్భంగా వనపర్తి జిల్లా పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండాటపాసుల విక్రయ దుకాణాలు రద్దీ ప్రదేశాలు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలు,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు లేదా పెట్రోల్ బంకులు సమీపంలో వివాదాస్పద స్థలాలలో ప్రజలు నివసించే ప్రాంతాలలో ఏర్పాటు చేయకుండ సంబంధిత అధికారులు తహసీల్దార్, ఫైర్ విభాగం మరియు పోలీసుశాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు బాణసంచ విక్రయాలను తగు జాగ్రత్తలు తీసుకొంటూ జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.బాణసంచా దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి.టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందపర్చాలి.ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించరాదు.జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు.జనవాసాలు లేని బహిరంగ ప్రదేశాలలో మాత్రమే టపాకాయల షాపుల ఏర్పాటు చేసుకోవాలి.దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, రెండు ఫైర్ఎక్స్ట్రిమిషన్‌లు ఉంచాలని సూచించారు.బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలి.టపాసుల దుకాణానికి నిర్దేశిత రుసుము చెల్లించి. విద్యుత్, ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల ఎన్ఓసి అనుమతి తప్పనిసరి.ఈ లైసెన్సులు 3 రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి.200 లీటర్ల వాటర్ బ్యారల్. నాలుగు ఇసుక బకెట్లు, నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి.దుకాణంలో ల్యాంప్‌లు, పెట్రోమ్యాక్స్‌లు పాత కరెంట్ తీగలు ఉంచరాదు. జాయింట్ కేబుల్స్ వాడవద్దు. జనరేటర్ 15 నుంచి 20 మీటర్ల దూరంలో ఉండాలి.దుకాణంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారే పనిచేయాలి.గోదాం ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలి

# బాల్య వివాహాలు జరుగకుండా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం)**






బాల్య వివాహాలు చేస్తే వధూ వరుల తల్లిదండ్రులతో పాటు వివాహంలో పాల్గొన్న ప్రతి ఒకరి పై కేసు నమోదు చేయడం జరుగుతుంది.వనపర్తి జిల్లాలో మాధ్యలోనే చదువు మానేసిన 181మంది విద్యార్థులను తిరిగి కళాశాలల్లో చేర్పించాలి. జిల్లాలో బాల్య వివాహాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.సెప్టెంబర్ 17 నుండి ప్రారంభమైన పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన లక్ష్యాలు, చేపట్టిన కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లాలో 498 మంది ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలను ఎన్.ఆర్.సి. సెంటర్ లో వైద్యంతో పాటు పౌష్టికాహారం అందించి వైద్యం చేయించినట్లు తెలిపారు.జనవరి, 1 నుంచి ఇప్పటి వరకు వనపర్తి జిల్లాలో 31 బాల్య వివాహాలు కేసులు నమోదు అయినట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో 181 మంది విద్యార్థులు కళాశాల నుండి మధ్యలోనే చదువు మానేసినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో 121 అబ్బాయిలు ఉండగా 60 మంది అమ్మాయిలు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.స్పందించిన జిల్లా కలెక్టర్ చదువు మానేసిన అమ్మాయిలు ఎక్కడున్నారో గుర్తించి తిరిగి కళాశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ, సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోను జిల్లాలో బాల్య వివాహాలు నిర్వహించడానికి వీలు లేదని ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే మాత్రం అమ్మాయి, అబ్బాయి తల్లిదండ్రులతో పాటు వివాహంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి పై చట్టరీత్య కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి పి డి ఆర్ డి ఓ ఉమాదేవి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూలర్ మోటార్స్ టర్బో ఇవి 1000 ఆవిష్కరణ









**- ఇది ప్రపంచంలోనే మొదటి వన్టన్ ఎలక్ట్రిక్ ట్రక్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 13 ( నిజం చెపుతాం ) ఎలక్ట్రిక్ వాణిజ్య వాహన రంగంలో అగ్రగమే యూలర్ మోటార్స్ హైదరాబాదులో రూలర్ టర్బో ఈవి తౌజండ్ను ఆవిష్కరించింది ఇది ప్రపంచంలోనే వన్ టన్ ఎలక్ట్రిక్ ట్రక్ రూపాయలు ఐదు పాయింట్ 99 లక్షల ఎక్స్ షోరూం ప్రారంభ ధరతో అందుబాటులో ఉంది ఈ వాహనము వన్ టన్ సర్టిఫైడ్ సామర్థ్యం 140 నుంచి 170 కిలోమీటర్ల రియల్ రింగ్స్ తో వస్తుంది డీజిల్ వాహనాలతో పోలిస్తే ప్రతి సంవత్సరము రూపాయలు ఒకటి పాయింట్ పదిహేను లక్షల వరకు ఆదా చేయవచ్చు నగరంలోని రద్దీ రహదారులు ఖర్చు పట్ల జాగ్రత్త గల డ్రైవరు వ్యాపార అవసరాలను దృష్టిలో ఉంచుకొని దీనిని ప్రత్యేకంగా రూపకల్పన చేశారు దీంతో ఇది ప్రపంచంలోనే మొదటి అధిక పనితీరు చవకైన ఎలక్ట్రికల్ మినీ ట్రక్ గా గెలిచింది హైదరాబాద్ వ్యాపారం వాహన రంగంలో కొత్త దశను ప్రారంభించినట్లు అయ్యింది ఈ సందర్భంగా యులర్ మోటార్స్ వ్యవస్థాపకుడు సీఈవో సౌరబ్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాదులోని వాణిజ్య రవాణా రంగం ఇప్పటివరకు డీజిల్ వాహనాలపై ఆధారపడి ఉందన్నారు పెరుగుతున్న ఇంధన ధరలు వేగంగా అభివృద్ధి చెందుతున్న లాజిస్టిక్ కార్యకలాపాలు విశ్వాసం ఏమైనా తక్కువ ఖర్చుతో కూడిన రవాణా అవసరాలు ఇవన్నీ స్వచ్ఛమైన ప్రత్యామ్నాయాలపై ఆసక్తిని పెంచుతున్నాయని తెలిపారు ఈ మారుతున్న పరిస్థితులకు టర్బో ఇవి థౌసండ్ పూర్తిస్థాయిలో సరిపోతుందన్నారు ఇది నగరంలో చిన్న వాణిజ్య వాహన విభాగంలో ఉన్న లోటును పూరిస్తుందన్నారు అధిక పనితీరు విస్తృత ప్లేట్ ఆపరేటర్స్ డ్రైవర్ ఎంటర్ ప్రైనులోక్ ఎన్నో ప్రయోజనాలు కలవన్నారు నగరానికి అనుకూలంగా పలు ఇవి విధానాలు అమల్లో ఉన్నాయన్నారు వీటిలో ముఖ్యంగా 2026 డిసెంబర్ వరకు అన్ని ఈవీలకు రోడ్డుపన్ను రిజిస్ట్రేషన్ ఫీజుపై 100% అనుమతులు జారీ హైవే లో ముఖ్య వ్యాపార ప్రాంతాలలో పబ్లిక్ చార్జింగ్ సదుపాయాల విస్తరణ ఉన్నాయని చెప్పారు, తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ఎలక్ట్రిక్ బస్సులు ప్రధానమంత్రి ఈ డ్రైవ్ పథకం కింద కేంద్ర సబ్సిడీలు ఉచిత పబ్లిక్ పార్కింగ్ టోల్ మినహాయింపు ఉన్నాయి అన్నారు ఈ చర్యలు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి ఆర్థికపనంగా మరింత ఆకర్షణయంగా మారుస్తున్నాయని తెలిపారు డీజిల్ వాహనాల నుంచి ఎలక్ట్రిక్ వాహనాలకు మారే డ్రైవర్లు వ్యాపారులకు ఎంతో నమ్మకండి పెంచుతున్నాయి అన్నారు ప్రదర్శిస్తుందన్నారు ఇది 140 ఎస్ఎం టార్క్ 230 ఎంఎం డిస్క్ బ్రేకులు ఆర్ వన్ త్రి వీల్ ప్లాట్ఫారంపై నిర్మించబడిందన్నారు ఈ సాంకేతిక డ్రైవర్లకు నగరంలోని కఠినమైన రోడ్లను సురక్షితంగా వేగంగా పూర్తి లోటుతో నడపగల నమ్మకాన్ని ఇస్తుందన్నారు సిసిఎస్ టు పాస్ట్ చార్జింగ్ సదుపాయము ఉందని చెప్పారు ఇది పరిశ్రమలోనే మొదటిసారి కేవలం 15 నిమిషాల ఛార్జింగ్తో 50 కిలోమీటర్ల రేంజ్ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్విజి డిస్ట్రిబ్యూటర్ విపి జగన్నాథ్ రెడ్డి ఏరియా మేనేజర్ అబ్దుల్ వహీద్ ఉప్పల్ షోరూం ఓనర్ టి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# యలమంచి ఉదయ్ కిరణ్ చే క్రికెట్ టోర్నమెంట్ విజేత లకు బహుమతుల పంపిణీ..

శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – సి వో ఈ సీ అకాడమీ ఫౌండర్ మానస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ.. మియాపూర్‌లోని నీలిమ గ్రీన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ (సి వో ఈ సి) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అవార్డు పంపిణీ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, ఛైర్మన్ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై, విజేతలు, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుల గ్రహీతలు, బెస్ట్ వికెట్‌కీపర్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మన్లకు మెమెంటోలు , షీల్డ్స్ అందజేశారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన ప్రసంగంలో "క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. ఇలాంటి అకాడమీలు భవిష్యత్తు క్రీడా ప్రతిభావంతులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి," అని పేర్కొన్నారు.విజేతలు, వారి తల్లిదండ్రులను వారి నిరంతర ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, అకాడమీ ఫౌండర్ శ్రీ మానస్ ముట్టవారపు, కోచులు దివాకర్, విష్ణు లను, వారి అద్భుత శిక్షణా నైపుణ్యాలు , యువ క్రీడాకారుల ప్రతిభాభివృద్ధిలో చేసిన అంకితభావం కోసం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంలో వారికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో శరత్, రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, మధు, సతీష్, సహా అనేక చిన్నారులు, తల్లిదండ్రులు, కోచులు , గ్రౌండ్ సిబ్బంది ఘనంగా పాల్గొన్నారు, కార్యక్రమాన్ని మరింత స్ఫూర్తిదాయకంగా, ఘనతవంతంగా స్మరణీయంగా తీర్చిదిద్దారు.



# క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన నిర్మల్ జట్టు






అక్టోబర్ 13 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) పట్టు వదలని పోరాటం జోనల్ ఫారెస్ట్ క్రీడల్లో నిర్మల్‌దే ఛాంపియన్ ట్రోఫీ జోనల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 పోటీలు విజయవంతంగా ముగిశాయి. రెండు రోజుల పాటు నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం, నిర్మల్ క్లబ్‌లో ఇండోర్, అవుట్‌డోర్ క్రీడాంశాల్లో పోటీలు జరిగాయికార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ కోర్ట్, నిర్మల్ శ్రీమతి శ్రీవాణి, విశిష్ట అతిథిగా చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, బాసర సర్కిల్ శ్రీ శర్వానన్ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.అథ్లెటిక్స్‌లో 35, ఇండోర్ గేమ్స్‌లో 13, టీమ్ ఈవెంట్స్‌లో 5 విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో సుమారు 350 మంది అటవీ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జట్టు విజేతలు (ప్రధాన ఈవెంట్లు):ఎ క్రీడ ఎ విజేత ఎ రన్నర్ అప్ ఎఎ టగ్ ఆఫ్ వార్ (పురుషులు) ఎ నిర్మల్ ఎ నిజామాబాద్ ఎఎ టగ్ ఆఫ్ వార్ (మహిళలు) ఎ ఆదిలాబాద్ ఎ నిర్మల్ ఎఎ వాలీబాల్ ఎ ఆదిలాబాద్ ఎ నిర్మల్ ఎఎ క్రికెట్ ఎ నిజామాబాద్ ఎ నిర్మల్ ఎఎ కబడ్డీ (పురుషులు) ఎ నిజామాబాద్ ఎ ఆదిలాబాద్ ఎఎ కబడ్డీ (మహిళలు) ఎ నిర్మల్ ఎ ఆదిలాబాద్ ఎఎ త్రో బాల్ (మహిళలు) ఎ ఆదిలాబాద్ ఎ నిర్మల్ ఎఎ మార్చ్ ఫాస్ట్ ఎ నిర్మల్ ఎ – ఎక్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన నిర్మల్ జట్టు ఓవరాల్ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది.వచ్చే ఏడాది జోనల్ లెవెల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌కు ఆదిలాబాద్ జిల్లా ఆతిథ్యం ఇవ్వనుంది అని సిసిఎఫ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ నిజామాబాద్ వికాస్ మీనా, డిఎఫ్ఓ నిర్మల్ నాగిని భాను, ఎఫ్డిఓ నిజామాబాద్ సుధాకర్ రావు, ఎఫ్డిఓ ఎఫ్ఎస్పి నిర్మల్ శివకుమార్, ఇతర అటవీ అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సివిల్ వివాదాలు స్టేషన్లు లో పరిష్కరించవద్దని జిల్లా ఎస్పీ



అక్టోబర్ 13 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) పోలీస్‌లో 4%ఖీ% ఫార్ములా న్యాయం, దృఢత, స్నేహం, నిబద్ధతతో తెలంగాణను ఆదర్శంగా నిలుపుదాం డీజీపీ ఆదేశాలపై నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల వీహెచ్ఎఫ్ కాన్ఫరెన్స్ సివిల్ వివాదాలు స్టేషన్లలో పరిష్కరించవద్దు అని స్పష్టం తెలంగాణ రాష్ట్ర పోలీసు ప్రధాన అధికారి శివధర్ రెడ్డి ఐపీఎస్ సూచనల మేరకు, నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఈరోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వీహెచ్ఎఫ్ సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని పోలీసు అధికారుల నుండి హోం గార్డుల వరకు అందరికీ డీజీపీ ప్రాధాన్యతలు, దిశానిర్దేశాలను వివరంగా తెలియజేశారు. పోలీసింగ్ నూతన సూత్రాలు:ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, డి.జి.పి. నిర్దేశించిన నాలుగు మూల సూత్రాలను ( న్యాయం, – దృఢత, – స్నేహం, – వృత్తిపరమైన నిబద్ధత) అనుసరించి పోలీసింగ్‌కు ప్రతీకగా నిలవాలని పిలుపునిచ్చారు.ముఖ్య ఆదేశాలు మరియు లక్ష్యాలు: ప్రజాకేంద్రిత పోలీసింగ్: ప్రజల్లో నమ్మకం కలిగించడం, వారిని రక్షించబడినవారిగా, గౌరవించబడినవారిగా అనిపించుకోవడం మన లక్ష్యం. ప్రజల విశ్వాసమే నిజమైన పోలీసింగ్ కొలమానం. ప్రాథమిక పోలీసింగ్ బలోపేతం: కింది స్థాయిలో ప్రజలతో అనుసంధానం, వేగవంతమైన స్పందన, స్థానిక సమాచార సేకరణపై దృష్టి సారించాలి. సాంకేతికత వినియోగం: డేటా ఆధారిత పోలీసింగ్, అంచనా విశ్లేషణలు, సైబర్ సామర్థ్యాల పెంపు ద్వారా సాంకేతిక వినియోగంలో తెలంగాణ పోలీసు ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేయాలి. ప్రజలతో భాగస్వామ్యం: కాలనీ సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థులు, మీడియాతో మరింత సమన్వయం కలిగి ఉండాలి.ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, అన్ని పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు దగ్గర నుండి హోం గార్డుల వరకు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు




కాకినాడ, అక్టోబర్ 13 (నిజం ప్రతినిధి): మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో స్థానిక పిఠాపురం జగ్గయ్య చెరువు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల నందు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ పిఠాపురం మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవంఅక్టోబర్ 11న నిర్వహించడం జరుగుతుంది.ప్రతీ సంవత్సరం ఒక అంశంపై అవగాహన కల్పించడం, ఈ సంవత్సరం "బాలికగా నాతోనే మార్పు – రండి ముందుకు " అనే అంశం పై అవగాహన కల్పించడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్ట పరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం పై, వివక్షత పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియ జేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది అన్నారు. అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబర్ 11 న అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్య రాజ్యసమితి గుర్తించింది అని తెలియజేసారు. 2012 సంవత్సరం అక్టోబర్ 11 న తొలిసారిగా ఈ దినోత్సవంను జరపడం జరిగింది అన్నారు.ఈ సంవత్సరం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వేడుకలు అక్టోబర్ 11 నుండి 18 వరకు జరగనున్నాయని ఈ సమావేశాలలో బాలికలకు వ్యాసరచన పోటీలు మరియు ఆటల పోటీలు కూడా నిర్వహించి వారికి అధికారులచే బహుమతులు అందజేయనున్నారని తెలిపారు.మండలంలో పలు పాఠశాలలలో ఈరోజు బాలికలకు వ్యాసరచన పోటీలు మరియు ఆటపాటల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి .దుర్గారాణి , ఐసిడియస్ సూపర్వైజర్ కె. ఎస్ అరుణ , గురుకులం ప్రిన్సిపల్ పి సుజాత, స్టాఫ్ నర్స్ సి.హెచ్. సుసన్న , తెలుగు టీచర్ శాంతి, అంగన్వాడీ కార్యకర్తలు టీ.వెంకటలక్ష్మి పి.నాగమణి, మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# వైద్య విద్యార్థినిని అభినందించిన ద్రాక్షారామ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 13..,నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మండలం ద్రాక్షారామకు చెందిన గౌసియా బేగం,రియాజ్ దంపతులు వృత్తి రీ త్యా టైలరింగ్ చేస్తూ కాకినాడలో స్థిరపడ్డారు.వారికి ముగ్గురు అమ్మాయిలు సంతానం కాగా మూడో అమ్మాయి గౌసియా షన్ను ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మక నీట్ ఎంట్రన్స్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 900 ర్యాంకు సాధించారు. అనంతరం కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ లో సీట్ సంపాదించి మెడికల్ విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె తన పూర్వ పాఠశాల ద్రాక్షారామ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ కి వచ్చారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పేరిచర్ల శేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరూ ఆమెను ఆత్మీయ పూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా గౌసియా షన్ను హైస్కూల్ లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుల కృషితో పాటు తల్లిదండ్రుల శ్రమ, త్యాగం కూడా ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గౌరవిస్తూ విద్యార్థులు చదువులో రాణించాలని ఆమె సూచించారు. ప్రధానోపాధ్యాయుడు పేరిచర్ల శేఖర్ మాట్లాడుతూ.... లక్ష్యసాధన చేరాలంటే అంకితభావంతో కూడిన కృషి ఉండాలని విద్యార్థులకువిద్యార్థులకు హితవు పలికారు. ప్రతిభకు పేదరికం అడ్డం కాదని గౌసియా షన్ను నిరూపించిందని కొనియాడారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని లక్ష్యసాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అరవ విస్సు, ఖాజా మొహిద్దీన్, కోడిప్రసాద్, మూర్తి, లక్ష్మి నారాయణ, రాజశేఖర్, మహాలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.



# అండర్ 19 స్కూల్ గేమ్స్ షటిల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు పందలపాక విద్యార్థి




అండర్ 19 స్కూల్ గేమ్స్ షటిల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు పందలపాక విద్యార్థినిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్ 13 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి తేజశ్రీ అండర్ 19 రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు సోమవారం గొల్లల మామిడాడ లో జి ఆర్ ఎస్ ఏ ఫ్యామిలీ హెల్త్ క్లబ్ నందు జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 బాలికల క్రీడా ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాల్ బ్యాట్మెంటన్ జట్టుకు తేజశ్రీ ఎంపికైనట్లు తెలియజేశారు శిక్షణ ఇచ్చిన వ్యాయమ దర్శకుడు ద్వారంపూడి యువరాజా రెడ్డి ని క్రీడాకారిణి తేజశ్రీ ని ప్రత్యేకంగా అభినందించారు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరపున తేజశ్రీ పాల్గొన్నట్లు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి సీనియర్ నూతన వ్యాయమదర్శకుడు ద్వారంపూడి రామ నాగ భీమేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు నాగబాబు వీరభద్రం అంజనీ కుమార్ చిలుకూరి శ్రీనివాస్ సాల సూరిబాబు నాగరత్నం ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తి పీఠాలు ఒకచోటే దర్శనం

- బలభద్రపురంలో మరో ఆధ్యాత్మిక కేంద్రం
- వైభవంగా విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ మహా ప్రతిష్ట



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్ 13తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో తూర్పు తిరుమలగా పేరుగాంచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక కేంద్రం వెలిసింది.సోమవారం అష్టాదశ పీఠ ద్వాదశ హర్లింగా విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ మహా ప్రతిష్ట వేద పండితులచే విశేష పూజలు భక్తుల శివనామ స్మరణ నడుమ అత్యంత వైభవంగా జరిగింది భక్తులకు పరమానందం కలిగించే విధంగా ఒకే పానమట్టంపై ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రతిష్ఠించబడ్డాయి.హిందూ శాస్త్రాలలో ప్రసిద్ధి చెందిన సోమనాథ్ (గుజరాత్),మల్లికార్జున (శ్రీశైలం, ఆంధ్రప్రదేశ్)మహాకాళేశ్వర్ (ఉజ్జయిని, మధ్యప్రదేశ్)ఓంకారేశ్వర్ (మధ్యప్రదేశ్)కేదార్నాథ్ (ఉత్తరాఖండ్)భీమశంకర్ (మహారాష్ట్ర)కాశీ విశ్వనాథ్ (వారణాసి, ఉత్తరప్రదేశ్)త్రింబకేశ్వర్ (మహారాష్ట్ర)వైద్యనాథ్ (ఝూర ండ్)నాగేశ్వర్ (ద్వారక, గుజరాత్)రామేశ్వరం (తమిళనాడు)ఘృష్ణేశ్వర్(మహారాష్ట్ర)లింగాలు దర్శనమివ్వడం విశేషం.ఈ పానమట్టం యొక్క ప్రత్యేకత భక్తులు ఒక్కసారిగా అభిషేకం చేసినప్పుడు ఆ పవిత్ర జలధార పన్నెండు లింగాలపై ప్రవహించి, అన్నిటికీ సమాన పూజారాధన కలుగుతుంది.అదే ప్రాంగణంలో విద్యా గణపతి,అష్టాదశ శక్తి పీఠాల ప్రతిరూపాలు కూడా కొలువుదీరడం, కాలభైరవుడు,నవగ్రహాలు, శ్రీ మేధా దక్షిణామూర్తి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఒకే చోట దర్శనంఇవ్వడం ఈ క్షేత్ర మహిమను మరింత పెంచింది.మొత్తం భారత జ్యోతిర్లింగ శక్తి ఒకచోటే వెలసిన క్షేత్రంగా వెరిసెల్లింది.ఈ మహత్తర కార్యంలో పాలుపంచుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు,అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆ మహా శివుని ప్రతిష్టకు గంగమ్మ ప్రత్యక్షంగా వర్షం రూపంలో వచ్చి శుద్ధి చేయడం మరో విశేషం అని భక్తులు తెలియజేస్తున్నారు. ఇక్కడికి వేల సంఖ్యలోవిచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమాన్ని వెంకటేశ్వర స్వామి మహాశివని అనుగ్రహంతో ,భక్తుల సహాయ సహకారాలతో వైభవంగా నిర్వహించడం జరిగిందని సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ వారు ధన్యవాదాలు తెలియజేశారు.

# మానవతా అవసరాలను తీర్చడంలో లయన్స్ ముందంజ

కాకినాడ, అక్టోబర్ 13 (నిజంప్రతినిధి): ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషం నిరాశ్రయులకు సేవలు అందిస్తున్న ఏకైక సేవా సంస్థ లయన్స్ క్లబ్ అని లయన్స్ జోన్ చైర్మన్ కొడాలి ఉమాదేవి పేర్కొన్నారు. రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ శ్రీకారం ఆధ్వర్యంలో క్లబ్బు కార్యదర్శి కర్రి వినీతా రెడ్డి సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవా భావం ఉన్న వ్యక్తులు అందరూ చేతులు కలిపి నప్పుడు పెద్ద స్థాయిలో సేవలు చేసే అవకాశం ఉదన్నారు. ఆ దిశగా లయన్స్ క్లబ్ సేవలు అందిస్తుందని ఉమాదేవి తెలిపారు. కార్యదర్శి వినీతా రెడ్డి మాట్లాడుతూ ఉన్నంతలోనే మన ఖర్చులు తగ్గించుకుని నిరాశ్రయుల అవసరాలను తీర్చగలిగితే అంతకు మించిన ధర్మం మరొకటి ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి అమ్మాజీ, సభ్యురాలు ఈశ్వరి ,మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ,డాక్టర్ శిరీష, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, కొమ్మూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ప్రగతిని మార్చేవిధంగా ఉన్న జీఎస్టీ సంస్కరణలు





**- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోకేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలు వల్ల దేశ ఆర్థిక ప్రగతి మారబోతుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.జీఎస్టీ తగ్గిపు వల్ల సామాన్యులకు భారీ ఊరట లభిస్తుందని చెప్పారు.మచిలీపట్నంలో సోమవారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో ఏర్పాటుచేసిన షాపింగ్ ఫెస్టివల్ ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రధాని నరేంద్ర మోదీ ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని అభినందించారు.జీఎస్టీ విధానంలో భారీ సంస్కరణలు తీసుకు రావటం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ వేగవంతంగా పురోగమిస్తుందని అన్నారు.పన్ను తగ్గింపు వల్ల మధ్య,పేద వర్గాలవారికి చక్కటి ప్రయోజనం చేకూరు తుందని అన్నారు.ముఖ్యంగా వ్యవసాయ రంగం,వైద్య రంగం,ఇన్సూరెన్స్ రంగాలకు అధిక ప్రాధాన్యత లభించిందని గుర్తు చేశారు.రైతులు ఉపయోగించే ట్రాక్టర్ ల ధరలు గణనీయంగా తగ్గుతాయని అన్నారు.అలాగే ప్రజలు అధిక ప్రాధాన్యత ఇచ్చే హెల్త్ ఇన్సూరెన్స్,జనరల్ ఇన్సూరెన్స్ వాటిపై పూర్తిగా జీఎస్టీ ఎత్తివేయటం హర్ష నియమని చెప్పారు.చరిత్రలో గుర్తుండిపోయే విధంగా సూపర్ సేవింగ్ పేరుతో జీఎస్టీ తగ్గింపు జరగటం విశేషమని తెలిపారు.అలాగే అన్నివర్గాలకు లాభం చేకూర్చే విధంగా నిత్యవసర సరుకులు పై పూర్తిగా జీఎస్టీ ఎత్తివేయటం గొప్ప విశేషమని,ప్రజలకు ఇది భారీ ఊరట అని అన్నారు.మందులపై సైతం జీఎస్టీని 18 శాతం నుండి 5 శాతానికి పరిమితి చేయటం పేదప్రజలకు లబ్ధి చేకూరు తుందని వివరించారు.అలాగే మధ్య తరగతి ప్రజలు అధికంగా వాడే గృహోపకరణాలపై సైతం పన్ను తగ్గింపు జరిగిందని గుర్తుచేశారు. ఏ విధంగా చూసినా కూడా దేశ ప్రధాని తీసుకున్న సంచలనాత్మక మైన నిర్ణయం వల్ల భారత దేశం రాబోయే కాలంలో మరింత ఆర్థిక పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ,టిడిపి నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాషా, మోటమర్రి బాబా ప్రసాద్,బచ్చుల అనిల్,లోగిశెట్టి వెంకట స్వామి,కౌతవరపు సత్యన్నారాయణ,పలువురు కూటమి నేతలు,జిల్లా అధికారులు,వ్యాపార వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.తొలుత ఏర్పాటు చేసిన స్టాల్స్ లను మంత్రి కొల్లురవీంద్ర పరిశీలించి,జీఎస్టీ తగ్గింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# పాటలీపుత్రలో మరో మహా సంగ్రామం

%నవంబరు 6, 11 తేదీలలో బీహార్ శాసనసభ ఎన్నికలు జరుగుతాయని, 14న ఫలితాలు వెలువడుతాయని ఎన్నికల సంఘం (ఇ.సి) ప్రకటించింది. చాలా కాలంగా దేశమంతా ఎదురు చూస్తున్న అతి కీలకమైన రాజకీయ సమరానికి రంగం సిద్ధమైంది. ప్రత్యేక ఓట్ల సవరణ (సర్) పేరిట ఎన్నికల సంఘం ఈ సమయంలోనే కొత్త ప్రహసనం ప్రారంభించడం దుమారం రేపింది. సుప్రీంకోర్టు కూడా అనేక విధాల సూచనలు చేసింది. ఎట్టకేలకు ఇ.సి సెప్టెంబరు 30న తుది జాబితా ప్రకటించింది. 63 లక్షల ఓట్లు తొలగిస్తే 23 లక్షల ఓట్లు చేర్చినట్టు ప్రకటించింది. ఇదిగాక మరో మూడు లక్షల ఓటర్లకు పైన అనర్హులుగా తొలగించింది. అయితే వారెవరూ ఎందుకు తొలగించబడ్డారనే దానిపై పారదర్శకత లేకుండా పోయింది. ఆఖరుకు సుప్రీంకోర్టు వారి పేర్లు వెల్లడించాలని కోరినా ఏవో మాటలతో కాలయాపన చేస్తున్న ఇ.సి ఇప్పుడు ఎన్నికల ప్రక్రియలోకి దిగిపోయింది. కాకుంటే అనేక దఫాలుగా ఎన్నికలు జరిపే సంప్రదాయం ఆపి ఒకటి రెండు దశల్లోనే ముగించాలని రాజకీయ పార్టీలన్నీ పట్టుపట్టడంతో ఎట్టకేలకు ఒప్పుకుంది. ఇక ఇప్పుడు ప్రధానమైన రెండు కూటములు ఎన్డిఎ, మహా ఘట్‌బంధన్ హోరాహోరీ పోరాటానికి సిద్ధమంటున్నాయి. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలతో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వంటి వారు కూడా పర్యటిస్తున్నారు. చెప్పాలంటే పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ స్పందన ఎలా వుంటుందా అని ప్రపంచమంతా చూస్తుంటే ఆయన బీహార్‌కు వెళ్లి 'నా నరాల్లో రక్తం కాదు, ఆగ్రహం ప్రవహిస్తున్నది' అనేట్టు మాట్లాడారు. ఎన్నికలు అక్టోబరులో వస్తాయి గనకే ఇంత హడావుడి పడ్డారని వేరే చెప్పాలా? మరికొన్ని గంటల్లో ఎన్నికల తేదీల ప్రకటన వెలువడుతుందనగా ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మెట్రో రైలును ప్రారంభించి ఏవో రాయితీలు ప్రకటించారు. ఒకప్పుడు మీకు ఎన్ని లక్షలు కావాలని ఊరించి ఉసూరనిపించిన మోడీ మహాశయుడు మరోసారి అదే తంతు నడిపించారు. ఏదో విధంగా బీహార్‌లో అధికారంలో కొనసాగకపోతే మిగిలిన చోట్ల కూడా దెబ్బ తింటామన్నది బిజెపి-ఆర్.ఎస్.ఎస్ భయం. దేశంలో మూడుసార్లు ఏదోలా అధికారంలోకి వచ్చినా వారికి కొరుకుడు పడని రాష్ట్రాలలో బీహార్ ఒకటి. అవకాశవాద ముఖ్యమంత్రి, జెడియు అధినేత నితీశ్ కుమార్ అటూ ఇటూ మారుతుండడాన్ని ఉపయోగించుకునే వారు మనుగడ సాగిస్తున్నారు. 2000 సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ వచ్చిన ప్రభుత్వాలన్నిటినీ మూడుగా విభజించి చూపడం పరిపాటి. వంటరిగా నితీశ్ కుమార్, బిజెపితో కలసి విడిపోయిన, ఆర్.జె.డి తో కలసి విడిపోయిన దశలు. అయితే ఈ సారికి వచ్చేసరికి రాజకీయ నైతికత కోల్పోయిన ఆయనను ఇంటి దారి పట్టించేందుకు ప్రజలు, ప్రతిపక్ష 'ఇండియా' వేదిక, వామపక్షాలు రంగం సిద్ధం చేసుకునే వున్నాయి. బిజెపి కూడా ఈ క్రమంలో నితీశ్‌ను వెనక్కు నెట్టి తామే పెద్ద శక్తిగా కూర్చోవడానికి సిద్ధమైపోయారు కూడా. అయితే ఒంటరిగా పోరాడగలిగిన సత్తా, ధైర్యం కూడా బిజెపికి లేవు.2020 శాసనసభ ఎన్నికల్లో ఆర్.జె.డి 75 స్థానాలతో అతి పెద్ద పార్టీగా వస్తే, బిజెపి 74 స్థానాలతో రెండవ స్థానంలో వచ్చింది. 44 తెచ్చుకున్న జెడియు మూడో స్థానంతో ఆగిపోయింది. పైగా ఆర్.జె.డి నాయకుడు లాలూ చిన్న కుమారుడు తేజస్వి యాదవ్ ప్రజామోద నాయకుడుగా నిలబడి ఉపముఖ్యమంత్రి అయ్యారు.ఒప్పందం మేరకు మొదట ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ నితిశ్‌నే ముఖ్యమంత్రిని చేసినా తన ప్రాబల్యం తగ్గిపోవడం సహించలేకపోయారు నితీశ్.

# నవంబర్ 3 నుండి సమ్మె బాట పట్టనున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు

**-ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి**





కాకినాడ, అక్టోబర్ 13 (నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని నవంబర్ మూడో తేదీ నుండి సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా కాకినాడలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం ఉదయం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన జరిగింది. ఈ నిరసనకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మరణించిన, రిటైర్మెంట్ అయినా వారి స్థానంలో వారి కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పర్మినెంట్ కార్మికుల బకాయి డిఏలు తక్షణమే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం 12 వ పి ఆర్ సి ని ప్రకటించి ఐ ఆర్ 30% తక్షణమే ఇవ్వాలని, మున్సిపల్ కార్మికుల ప్రస్తుతం ఉన్న బ్యాంక్ ఖాతా నుండి యాక్సిస్ బ్యాంకు లోకి మళ్ళించుకోవాలని కమిషనర్ల ఒత్తిడి నుండి ఆపాలని, 7, 12 ,2023 నాటి ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా వర్క్ ఆఫ్ నేచర్ బట్టి ప్రస్తుతం పనిచేస్తున్న ఇంజనీరింగ్ ఆఫీస్ సిబ్బంది, స్కూల్ స్లీపర్స్ వంటి వారికి వేతనాలు పెంచి మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తరపున నవంబర్ 3 నుండి సమ్మె చేస్తున్నట్లు సమ్మె నోటీస్ అడిషనల్ కమిషనర్ కి అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం మంజూరు చేయాలని, కాకినాడ స్పెషల్ శానిటేషన్ కార్మికులను, టాయిలెట్ కార్మికులను ఆప్కాస్ లో విలీనం చేసి జీతాలు పెంచాలని, బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని,పర్మినెంట్ కార్మికుల ఎస్.ఆర్ లను త్వరితగతన పూర్తి చేయాలని, కమిషనర్ కార్యాలయంలో ఆడిటర్ను నియమించాలని, ఎస్సార్లు పూర్తి చేయడంలో అలసత్వం విడనాడాలని ఆయన అన్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్స్, యూనిఫారం, ఎప్రాన్, గ్లౌజులు, పనిముట్లు కొరత తీర్చాలని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అక్టోబర్ 13న సమ్మె నోటీసులు అందించాలని, గాంధీ విగ్రహాలకు సమస్యలతో కూడిన వినతులు అందజేయాలని, అక్టోబర్ 22న మున్సిపల్ కార్యాలయాలు ఎదుట ధర్నాలు నిర్వహించాలని, అక్టోబర్ 25వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా వద్ద నుండి బైక్ ర్యాలీ ప్రారంభించాలని, అక్టోబర్ 27న ఆర్డీవో కార్యాలయం ముట్టడి చేయాలని, అక్టోబర్ 29,30 తేదీల్లో సిడిఎంఎ కార్యాలయం ఎదుట దీక్షలు, నవంబర్ 3 నుండి మున్సిపల్ సమ్మె ప్రారంభమవుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఈశ్వరరావు, ధనాల శ్రీనివాస్, బంగారు రాజేష్, నక్క లక్ష్మణరావు, సింగంపల్లి రమణ, నిమ్మకాయల ఈశ్వరరావు, తంగేళ్ల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టి ప్రజలు ప్రాణాలు కాపాడాలి

**- శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్**

పిఠాపురం కాంసెన్సీ (నిజం రిపోర్టర్) అక్టోబర్ 13 ఈ మధ్య కాలంలో జరుగుతున్న అక్రమ కల్తీ మద్యంపై నిరసిస్తూ రోజు సోమవారం ఉదయం గంటలకు పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి సీతయ్య గారి తోట హార్వెస్ట్ స్కూల్ వద్ద ఉన్న పిఠాపురం ప్రొబిషన్ఎక్సైజ్ కార్యాలయమునకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేసి వినతిపత్రం అందజేసిన శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్..ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక కల్తీ మద్యం రాష్ట్రంలో విపరీతంగా తయారవుతున్నాయని అక్రమ మార్గాల ద్వారా మధ్య షాపులకు సరఫరా అవుతున్నాయని రాష్ట్రంలో నకిలీమద్యాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరడమైనది,నకిలీ మద్యం దందాపై దర్యాప్తు జరిపి దోషులను వెంటనే శిక్షించాలని,ఇటీవల కాలంలో వార్తాపత్రికల ద్వారా తెలిసిన అక్రమకల్తీ మద్యం వల్ల మరణించిన పేద కుటుంబాలను కూటమీ ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని, మరణానికి కారణమైన దోషులను వెంటనే శిక్షించాలని కోరడమైనది,బెల్ట్ షాపులను పర్మిట్ రూములను వెంటనే రద్దు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకులు జడ్పీ చైర్మన్ శ్రీ విప్పర్తి వేణుగోపాలరావు ,




పిఠాపురం%ు% గొల్లప్రోలు,మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు,మండల పట్టణ పార్టీ అధ్యక్షులు,జడ్పీటిసి సభ్యులు,ఎంపీటీసీలు, సర్పంచులువైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గం,మండలం%ు% పట్టణములలో వివిధవిభాగాలలో వివిధహోదాకలిగిన నాయకులు పాల్గొనడం జరిగినది.

# పీజీఆర్ఎస్ కు 353 అర్జీలు..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.**





కాకినాడ, అక్టోబర్ 13 (నిజం ప్రతినిధి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ త్రినాథ్బీ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్.శ్రీధర్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు లతో కలిసి హాజరై కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, ఆటో డ్రైవర్ల సేవలో వంటి అంశాలకు చెందిన మొత్తం 353 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలే ని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను, వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.అర్జీ దార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలి

**- గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలన**
**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

నల్లగొండ అక్టోబర్ 13:సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.





# ఆ రోజే సంతాన ప్రాప్తిరస్తు..



విక్రాంత్, చాందినీ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు'. సంజీవ్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్లపై రూపొందుతున్న ఈ సినిమాలో వెన్నెల కిషోర్ డాక్టర్ భ్రమరం పాత్రలో న వ్వించబోతున్నారు. తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్‌గౌడ్, తాగుబోతు రమేశ్, అనిల్ గీలా, సద్దాం తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు.నేటి సమాజంలో యువ దంపతులు ఎదుర్కొంటు న్న ఓ సమస్య నేపథ్యంగా పూ ర్తిస్థాయి వినోదాత్మకంగా దర్శకుడు ఈ చి త్రాన్ని తీర్చిదిద్దారు. ఈ యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఎట్టకేలకు కొత్త విడుదల తేదీని ఖరారు చేసుకుంది. ఈ సినిమాను నవంబర్ 14న విడుదల చేయనున్నట్టు మే కర్స్ శనివారం అధికారికంగా ప్రకటించారు.

## తెలుసు కదా చూస్తే అందరూ వాటి గురించే మాట్లాడుకుంటారు!

సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'తెలుసు కదా'. ఈ చిత్రంలో శ్రీనిధిశెట్టి, రాశిఖన్నా హీరోయిన్లు. ప్రముఖ స్టైలిస్ట్ - ఫిల్మ్ మేకర్ నీరజ కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ హ్యూజ్‌బజ్ క్రియేట్ చేశాయి. అక్టోబర్ 17న సినిమా విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో కథానాయకి రాశిఖన్నా విలేకరులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె చెప్పిన విశేషాలివీ..



## స్టార్ హీరోయిన్ కి ఇదేం వింత అలవాటు..?

కాంతారా 1 తో మరింత పాపులారిటీ తెచ్చుకుంది కన్నడ భామ రుక్మిణి వసంత్. సినిమాలో కనకావతి గా తన పవర్ చూపించింది. సప్త సాగరాలు దాటి రెండు భాగాలతో సౌత్ ఆడియన్స్ లో పాపులర్ అయిన రుక్మిణి కాంతారా చాప్టర్ 1 తర్వాత మరింత ట్రెండింగ్ లో ఉంది. ప్రస్తుతం నేషనల్ ఆడియన్స్ ముఖ్యంగా సౌత్ ఆడియన్స్ అంతా కూడా ఆమె మాయలో ఉన్నారు. ఐతే తన కెరీర్ ఇంకా తనకున్న కొన్ని హ్యాబిట్స్ గురించి రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పి షాక్ ఇచ్చింది రుక్మిణి. నటిగా మారడానికి ముందు మోడలింగ్ చేశా అది చూసే మొదటి ఆఫర్ వచ్చిందని చెప్పింది రుక్మిణి.సప్త సాగరాలు దాటి సినిమాకు ఆడిషన్ కోసం డైరెక్టర్ కి మెసేజ్ చేశా.. ఐతే దాన్ని చూస్తారని నేను అనుకోలేదు. అది చూసి ఆడిషన్ కి పిలిచి ఛాన్స్ ఇచ్చారు. ఆ మెసేజ్ చూడకపోయి ఉంటే ఆ అవకాశం వచ్చేది కాదు. ఆ సినిమా తర్వాత చాలా ఆఫర్లు వచ్చాయని చెప్పుకొచ్చింది రుక్మిణి. ఇక సినిమాల్లోకి వెళ్లాలనే ఆలోచనతోనే లండన్ లో థియేటర్ ఆర్ట్స్ పూర్తి చేశానని చెప్పింది. తండ్రి ఆర్మీలో ప్రాణాలు విడిచే సరికి చెల్లిని తనని అమ్మే అన్నీ దగ్గర ఉండి చూసుకుందని చెప్పుకొచ్చింది రుక్మిణి. ఇక తనకు బుక్స్ చదవడం అంటే చాలా ఇష్టమని.. ఎక్కడ షూటింగ్ జరుగుతున్నా దగ్గర్లో ఏదైనా లైబ్రరీ ఉందా అని వెతుకుతా.. అక్కడకు వెళ్లి బుక్స్ చదువుతా అంటుంది అమ్మడు. బుక్స్ చదవడం వల్ల క్యారెక్టర్స్ లో ఎలా నటించాలి అన్నది ఇంకా అర్థమవుతుందని అంటుంది అమ్మడు.

## కిరణ్ అబ్బవరం 'కె-ర్యాంప్' ట్రైలర్ కు ఆడియన్స్ నుంచి భారీ రెస్పాన్స్

### యూట్యూబ్‌లో 33 లక్షలకు పైగా వ్యూస్ నమోదు
### హీరోహీరోయిన్లుగా కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజ
### జైన్స్ నాని దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం
### అక్టోబర్ 18న దీపావళి కానుకగా థియేటర్లలోకి

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'కె-ర్యాంప్'. ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. విడుదలైన కొద్ది సమయంలోనే యూట్యూబ్‌లో 33 లక్షలకు పైగా వ్యూస్‌ను, 86 వేలకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకుని సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ట్రైలర్‌కు వస్తున్న ఈ స్పందన సినిమాపై అంచనాలను పెంచుతోంది.ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన యుక్తి తరేజ హీరోయిన్‌గా నటించింది. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌పై శివ బొమ్మాక్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ప్రముఖ సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టగా, చోటా కె ప్రసాద్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా, రవీంద్ర రాజా సంభాషణల రచయితగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ట్రైలర్‌కు వస్తున్న అద్భుతమైన స్పందనతో చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది. దీపావళికి థియేటర్లలోకి రానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.






## కాంతార చాప్టర్-1 వెనుక ఇంత జరిగిందా?

కాంతార: చాప్టర్ 1' సినిమా నిర్మాణం విషయంలో ఎన్నో సమస్యలు తలెత్తాయని, షూటింగ్ ఆలస్యమైందని వచ్చిన వార్తలను నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి తీవ్రంగా ఖండించారు. అవన్నీ కొందరు కావాలనే సృష్టించిన కథనాలని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ పుకార్లపై స్పందిస్తూ, సినిమా నిర్మాణం సాఫీగా సాగిందని తెలిపారు. ఈ సందర్భంగా రిషబ్ శెట్టి మాట్లాడుతూ, "నిజానికి మాకు ఎలాంటి సమస్య రాలేదు. అదంతా కేవలం కొందరు కల్పించిన ప్రచారం మాత్రమే. మేము అడవిలో షూటింగ్ చేస్తున్నాం, అక్కడ నెట్‌వర్క్ కూడా సరిగా ఉండదు. అందుకే మీడియాకు, ప్రజలకు దూరంగా ఉండాల్సి వచ్చింది" అని వివరించారు.



## ఒక్కొక్కరికి ఒక్కో రకమైన అనుభవం ఎదురవుతుంది

ప్రియదర్శి, నిహారిక ఎన్‌ఎం జంటగా నటించిన చిత్రం 'మిత్ర మం డలి'. విజయేందర్ దర్శకుడిగా బీవీవర్క్స బ్యానర్‌పై బన్నీవాస్ సమర్పణలో కళ్యాణ్ మంథిన, భానుప్రతాప, డాక్టర్ విజేం దర్‌రెడ్డి తీగల నిర్మించారు. ఈ చిత్రం అక్టోబర్ 16న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో హీరోయిన్ నిహారిక మీడియాతో ముచ్చటిం చారు. "నేను ముందు 'మిత్ర మండలి' కథే విన్నాను. కానీ తమిళ చిత్రం 'పెరుసు' ముందుగా విడుదలైంది. ఈ సినిమాలో ఉండే భారీ క్యాస్టింగ్ వల్ల అందరి డేట్స్ అడ్జస్ట్ కావడానికి చాలా టైమ్ పట్టింది. ఈ సినిమా కథ, కథనం చాలా కొత్తగా ఉంటుంది. థియేటర్‌కు వచ్చిన ప్రతి ఒక్కరినీ హాయిగా నవ్వించేస్తుంది. ఈ చిత్రంలో నేను ఓ సాఫ్ట్ పాత్రను పోషించాను. చాలా కొత్తగా ఉంటుంది. ఇన్‌ఫ్లూయెన్సర్‌గా నాకు చాలా కంఫర్ట్ ఉంటుంది. సినిమాల్లో నటించడం చాలా కొత్తగా, ఆనందంగా ఉంది. నాకు అన్ని కూడా కామెడీ బేస్డ్ చిత్రాలే వస్తున్నాయి. అందుకే డిఫరెంట్ సబ్జెక్ట్‌లను ఎంచుకోవాలని చూస్తున్నా. కామెడీ ప్రధాన చిత్రాలకే ప్రాధాన్యమిస్తున్నా. ఇండస్ట్రీలో ఒక్కొక్కరికి ఒక్కో రకమైన అనుభవం ఎదురవుతుంది.